ప్రజాశక్తి
మంగళవారం 5 ఆగస్టు 2025
8 పేజీలు
విశాఖపట్నం అనకాపల్లి

వినతులతో సరిపెడతారా ?

కుమారస్వామికి వినతిపత్రం అందజేస్తున్న శ్రీభరత్

- ఉక్కుపై ముఖ్యమంత్రితో రాజకీయ ఒత్తిడి చేసేదెప్పుడు ?
- మూడు నెలలుగా కాంట్రాక్టు కార్మికుల తొలగింపు
- ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగదన్న కేంద్రం
- ధీటుగా స్పందించని జిల్లా ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ ఉక్కుపై ప్రైవేటీకరణ కత్తి వేలాడుతూనే ఉంది. ఓ వైపు ప్లాంట్‌లోని కీలక విభాగాలను నిర్వీర్యపరుస్తూనే, మరోవైపు కాంట్రాక్టు కార్మికుల తొలగింపులకు యాజమాన్యం పాల్పడుతోంది. ఇంత జరుగుతున్నా స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే, ఇతర ప్రజాప్రతినిధులు స్పందించడం లేదు. ప్రైవేటీకరణను ఆపే ప్రయత్నం చేయడం లేదు. తూతూ మంత్రంగా అప్పుడప్పుడూ కేంద్ర మంత్రులకు వినతులు మాత్రం సమర్పించి ఊరుకుంటున్నారు.

కొద్దినెలలుగా ప్లాంట్‌లోని కాంట్రాక్టు కార్మికులను యాజమాన్యం కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ ఆదేశాలతో తొలగించేస్తూ మరోవైపు బీహార్, ఒడిశా రాష్ట్రాల నుంచి కార్మికులను రప్పిస్తోంది. వారికి పనిపై నిపుణత్వం లేకపోయినా పట్టించుకోవడం లేదు. తాజాగా సోమవారం ఢిల్లీలోని కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డి.కుమారస్వామిని విశాఖపట్నం ఎంపీ ఎం.శ్రీభరత్ కలిసి ఉక్కు సమస్యలను ఆయన దృష్టిలో పెట్టారు. అంతవరకూ బాగానే ఉన్నా ప్రైవేటీకరణ నుంచి వెనక్కు తగ్గండన్న ఒత్తిడి ఏకోశానా కానరాలేదు. కేంద్రంలోని బిజెపి సర్కారు మనుగడ రాష్ట్రంలోని టిడిపి కూటమిపై ఆధారపడి ఉన్నా ఉక్కుపై పట్టు పట్టకుండా ఈ వినతులు, అర్జీలేమిటి? అని ఈ ప్రాంత ప్రజలు, కార్మికులు ప్రశ్నిస్తున్నారు.

ప్రస్తుత దశలో రాజకీయ ఒత్తిడే కీలకం

ఇప్పుడు కావలసిందల్లా రాజకీయ ఒత్తిడి తప్ప వినతులతో ఏ ప్రయోజనం ఉంటుందన్న చర్చ సర్వత్రా నడుస్తోంది. పైగా ఇటీవలే పార్లమెంట్‌లో వైసిపి రాజ్యసభ సభ్యుడు వైవి.సుబ్బారెడ్డి విశాఖ స్టీల్‌పై ప్రైవేటీకరణ ఆగినట్టేనా ? అని అడిగిన ప్రశ్నకు గత నిర్ణయానికే అంటే 100 శాతం వ్యూహాత్మక అమ్మకానికే తాము కట్టుబడి ఉన్నామని ఉక్కు సహాయ మంత్రి శ్రీనివాస వర్మ చెప్పిన సమాధానంతో ఉక్కు పట్ల కేంద్ర వైఖరి మరోసారి బట్టబయలైంది. మంత్రి సమాధానం కార్మికవర్గంలో తీవ్ర అలజడి రేపుతోంది. ఈ పూర్వరంగంలో దీన్ని చల్లార్చడానికి చార్టర్ ఆఫ్ డిమాండ్స్ పేరుతో ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ హస్తినకు వెళ్లారని తెలుస్తోంది. ఇదంతా 'పక్కదారి పట్టించే వ్యవహారం' మిగతా 2లో..

వాయువులు లీకైన ఫార్మా సిటీలోని లుపిన్ కంపెనీ

అస్వస్థతకు గురైన కార్మికుడు

పరవాడ ఫార్మా సిటీలో ప్రమాదం

- లుపిన్‌లో ఘాటైన వాయువు లీకుతో ఆరుగురికి అస్వస్థత
- ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలి : సిఐటియు

ప్రజాశక్తి - పరవాడ, గాజువాక విలేకరులు

పరవాడ ఫార్మా సిటీలోని లుపిన్ మాన్యుఫ్యాక్చరింగ్ ఇండియా లిమిటెడ్ పరిశ్రమలో మరోసారి ప్రమాదం చోటు చేసుకుంది. సోమవారం తెల్లవారు జామున 3.15 గంటల సమయంలో రియాక్టర్ నుంచి ఘాటైన వాయువుల లీకుతో ఆరుగురు అస్వస్థతకు గురయ్యారు. వారు గాజువాక సమీపంలోని కిమ్స్ ఐకాన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ప్రమాద ఘటన ఫార్మా కంపెనీల్లోని భద్రతా ప్రమాణాల డొల్లను మరోసారి పట్టిచూపింది. ప్రమాద బాధితులను ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ పరామర్శించారు. లుపిన్‌లో ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని సిఐటియు అనకాపల్లి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.లోకనాథం, ఆర్.శంకరరావు డిమాండ్ చేశారు. పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు సక్రమంగా లేకపోవడం వల్లనే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. భద్రతా అధికారుల నిర్లక్ష్య తీరును ప్రశ్నించారు. చికిత్స పొందుతున్న కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వారు కోలుకునే వరకూ పూర్తిస్థాయి వేతనాలు చెల్లించాలని, యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. (ప్రధాన వార్త మెయిన్‌లో..)

నిర్వాసితులంటే అంత చిన్నచూపా!

వార్త 6లో..

స్మార్ట్ మీటర్ల భారాలు వద్దు

వార్త 4లో..

క్రీడల్లో బాలసరస్వతి ప్రతిభ

వార్త 5లో..

మద్రిపాలెంలోని అర్బన్ సిడిపిఒ కార్యాలయం వద్ద పనిచేయని సెల్‌ఫోన్లతో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

పని చేయని ఫోన్లు మాకొద్దు

పలుచోట్ల అంగన్‌వాడీల నిరసనలు వార్తలు 8లో..

స్పా సెంటర్‌లో వ్యభిచారం

- ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ టాస్క్‌ఫోర్స్ అధికారులు సోమవారం ఎంవిపి.పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ స్పా సెంటర్‌పై మెరుపుదాడి చేయగా వ్యభిచార ఘటన వెలుగు చూసింది. టాస్క్ ఫోర్స్ పోలీసులకు వచ్చిన పక్కా సమాచారంతో ఎంవిపి సెక్టార్-5లో ఉన్న యాక్షన్ బ్యూటీ జోన్ యునిసెక్స్ సెలూన్‌పై దాడి చేశారు. లోపలికి వెళ్లి చూడగా పోలీసులు షాక్ తిన్నారు. సెలూన్ నిర్వాహకులు న్యూ డ్రీమ్ స్పా ముసుగులో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. అక్కడ ఉన్న ఆరుగురు యువతులు, ఇద్దరు విటులను, ఇద్దరు నిర్వాహకులలో ఒకరైన కిరణ్‌ను అదుపులోకి తీసుకున్నారు. మరొక నిర్వాహకుడు సాయి పరారీలో ఉండగా ఆయన కోసం గాలిస్తున్నారు. పట్టుబడ్డ వారి నుంచి నగదు, మొబైల్ ఫోన్స్, కండోమ్ ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం టాస్క్ ఫోర్స్ పోలీసులు ఈ కేసును ఎంవిపి.పోలీసులకు అప్పగించారు. వారు దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసులో ముగ్గురిని అరెస్టు చేశారు. యువతులు ఎవరు, ఎప్పటి నుంచి స్పా సెంటర్‌లో పని చేస్తున్నారనే విషయమై ఆరా తీస్తున్నారు.

అర్జీల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : పిజిఆర్‌ఎస్‌కు ప్రజల నుంచి వచ్చే వినతుల పరిష్కారంలో అధికారులు ప్రత్యేకశ్రద్ధ వహించాలని కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ భవనంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్‌ఎస్)లో జె.సి మయూర్ అశోక్, డిఆర్‌ఓ భవానీ శంకర్‌తో కలిసి వినతులు స్వీకరించారు. ప్రజలు వివిధ సమస్యలపై 304 వినతులు అందజేశారు. రెవెన్యూ విభాగానికి చెందినవి 80, జివిఎంసి 66, పోలీస్ శాఖవి 22 ఉండగా, మరొక 136 ఇతర అంశాలకు చెందినవి ఉన్నాయి. గత వారం జరిగిన పిజిఆర్‌ఎస్‌పై సమీక్ష చేశారు. కాల్‌సెంటర్ ఫీడ్ బ్యాక్ మరింత మెరుగుపడాలని కలెక్టర్ నిర్దేశించారు. జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవానీశంకర్, వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

జివిఎంసిలో 99 వినతులు

ఎంవిపి.కాలనీ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో జివిఎంసిలో అన్ని విభాగాలకు కలిపి 99 వినతులు వచ్చాయని మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరంలో అదనపు కమిషనర్ డి.వి.రమణ మూర్తి తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. సమస్యలను పరిష్కరించాలని కోరారు.

పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి..

వినతులతో సరిపెడతారా ?

మినహా ఇంకేమీ కాదన్నది స్పష్టమౌతోంది. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో ఢిల్లీకెళ్లి ప్రధానిపై ఆంధ్రప్రదేశ్ తరపున ఒత్తిడి తెచ్చి ప్రస్తుత పరిస్థితిని చక్కదిద్దితేగానీ ఎలాంటి మార్పూ రాదని కార్మికులు, వారి కుటుంబ సభ్యులు చెబుతున్నారు. మరోవైపు విశాఖ విమల విద్యాలయాన్ని మూయడానికి వీల్లేదంటూ ఈ ప్రాంత ప్రజానీకం, విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తుంటే విఆర్‌ఎస్ అమలు చేసి అక్కడ పనిచేసేవారికి ఆర్థిక భద్రత ఇవ్వాలంటూ శ్రీభరత్ తన మెమోరాండంలో పేర్కొనడం విస్మయం గొలిపే అంశం. తాజా వినతిలో ప్లాంట్‌లో పూర్తిస్థాయి ఉద్యోగుల నియామకం, ఉద్యోగోన్నతులు, ఉత్పత్తి సామర్థ్యం, ముడిసరుకుల లభ్యత వంటి వ్యూహాత్మక అంశాలపై శ్రీభరత్ ప్రస్తావించడం మంచిదే అయినా ప్రైవేటీకరణ ఆగనిదే పైవేవీ అంత ఆచరణకు రావు. ఇదిలా ఉండగా అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని సానుకూలంగా స్పందిస్తానని, విశాఖ ఉక్కుకు తన మద్దతు ఉంటుందని ఉక్కు మంత్రి కుమారస్వామి హామీ ఇచ్చినట్లు శ్రీభరత్ మీడియాకు సోమవారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేశారు.

రోడ్డు నిర్వాసితుల సమస్యలపై నిరసన

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : అనకాపల్లి - అచ్యుతాపురం రోడ్డు నిర్వాసితులకు ఇళ్లు, దుకాణాలు, భూములకు ఒకేసారి నష్టపరిహారం చెల్లించాలని, ఆ నష్టపరిహారం టిడిఆర్ బాండ్లు రూపంలో కాకుండా నగదు రూపంలోనే ఇవ్వాలని అచ్యుతాపురం రోడ్డు విస్తరణ నిర్వాసితుల సంఘం కన్వీనర్ ఆర్.రాము, కో-కన్వీనర్ కె.రామసదాశివరావు ఆధ్వర్యంలో సోమవారం ఉదయం సిరిపురంలోని వియంఆర్‌డిఎ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో నిర్వహించిన గ్రామ సభల్లో టిడిఆర్ బాండ్లు వద్దని నిర్వాసితులంతా ముక్తకంఠంతో వ్యతిరేకించిన విషయాన్ని గుర్తుచేశారు. అయినా నేడు భూములు కోల్పోతున్న వారికి టిడిఆర్ బాండ్లే ఇస్తామని చెప్పడం, కొంతమందికి టిడిఆర్ బాండ్లు జారీచేస్తున్నట్లు జరుగుతున్న ప్రచారం వల్ల భూములు, ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులు ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రస్తుత మార్కెట్ ధరల ప్రకారం భూములు, ఇళ్లు, వాణిజ్య భవనాలు కోల్పోతున్న నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం, పునరావాసం కల్పించాలన్నారు. అనంతరం వియంఆర్‌డిఎ ప్రజాదర్బార్‌లో ఛైర్మన్ ఎం.ప్రణవ్‌గోపాల్‌కు, కమిషనర్ కె.విశ్వనాథన్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం 78వ వార్డు కార్పొరేటర్ బి.గంగారావు, రైతు సంఘం నాయకులు కర్రి అప్పారావు, బాబూరావు పాల్గొన్నారు.

పైడిరాజు కుటుంబాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : అకాల మరణం చెందిన పారిశుధ్య కార్మికుడు నక్కిడాపు పైడిరాజు కుటుంబాన్ని జివిఎంసి అధికారులు ఆదుకోవాలని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు టి.నూకరాజు, ప్రధాన కార్యదర్శి ఉరుకూటి రాజు కోరారు. అస్వస్థతతో కెజిహెచ్‌లో చేరిన పారిశుధ్య కార్మికుడు పైడిరాజు ఆదివారం రాత్రి 10 గంటల ప్రాంతంలో కన్నుమూశారు. ఆయన పార్థివదేహాన్ని జివిఎంసి 98వ వార్డు పరిధి అడివివరానికి తరలించారు. అక్కడకు వెళ్లి నాయకులు నివాళ్లర్పించారు. పైడిరాజు అడవివరం ఏరియాలో నివాసం ఉంటూ, డప్పు కళాకారుడుగా గుర్తింపు పొంది, అక్కడే పారిశుధ్య పనిచేసేవాడన్నారు. ఆయన మృతి తీరని లోటని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు గొలగాని అప్పారావు, కెఎస్.బాలు, ముద్దాడ ప్రసాద్, జెఆర్.నాయుడు, ఇ.అదినారాయణ పాల్గొన్నారు.

స్టార్టప్ ఇండియాతో యువతకు మేలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : స్టార్టప్ ఇండియాతో యువతకు మేలు జరుగుతుందని సామ్‌సంగ్ సౌత్ వెస్ట్ ఆసియా కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్‌పి చున్ అన్నారు. విశాఖ నగరంలో సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సామ్ సంగ్ సాల్వ్ ఫర్ టుమారో ఆశయ లక్ష్యాన్ని తెలియజేశారు

ఎస్ఎఫ్ఐ ధర్నా

పాఠశాల విద్యాశాఖ ప్రతులను దగ్ధం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : పాఠశాలలోనికి మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు మినహా, ఎవరినీ అనుమతించరాదని పాఠశాల విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వులు విద్యార్థుల స్వేచ్ఛను, ప్రజాస్వామిక హక్కులను హరించే విధంగా ఉన్నాయని, వాటిని వెనక్కి తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) విశాఖ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తూ సోమవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఉత్తర్వుల కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎల్.జెనాయుడు మాట్లాడుతూ పాఠశాల విద్యా కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వుల మూలంగా విద్యార్థులు తమ స్వేచ్ఛను కోల్పోతారన్నారు. ఈ వైఖరి సరైనది కాదన్నారు. విద్యాశాఖకు మంత్రిగా ఉన్న నారా లోకేష్ అటువంటి సమయంలో విద్యాశాఖ ఎటువంటి చర్యలు చేపట్టిందని ప్రశ్నించారు. ఒక పక్క పాఠశాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఆందోళనలు చేస్తుంటే ప్రభుత్వం ఇటువంటి అప్రజాస్వామిక ఉత్తర్వులతో అణిచివేయాలనుకోవడం దుర్మార్గం అన్నారు. ఈ ఉత్తర్వులు ద్వారా ప్రయివేటు, కార్పొరేటు పాఠశాలల్లో విద్య వ్యాపారాన్ని, అక్కడ జరిగే అరాచకాలను ఎస్ఎఫ్ఐ, ఇతర విద్యార్థి సంఘాలు అడ్డుకొని, ప్రభుత్వం దృష్టికి తెచ్చిన ఘటనలు అనేకం ఉన్నాయన్నారు. ఈ ఉత్తర్వులు ద్వారా ఇక నుండి ప్రైవేటువారి వ్యాపారం, అన్యాయాలను బయటకు తీసే అవకాశం లేకుండా పోతుందని, వారి దోపిడీ పెంచుకునేందుకు దోహదపడతాయన్నారు. ఇది ప్రజాస్వామ్య ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యార్థి సంఘాలతో సంప్రదింపులు జరిపేవారని వారి పాత్రను గుర్తు చేసారు. ఎటువంటి రాజకీయాలకు తావివ్వొద్దని చెప్పిన్న విద్యాశాఖ పిటిఎం పేరుతో చేసేదేమిటని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు వారి అనుచరులు పాఠశాలల్లోకి వచ్చి సమస్యలు చెప్పినవారిని బెదిరించిన సంఘటనలు కూడా ఉన్నాయి కదా స్వేచ్ఛను హరించే విధంగా ఉన్నందున, రాష్ట్ర వ్యాప్తంగా ఉత్తర్వుల కాపీ దగ్ధం చేసే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జి.అజయ్, ఉపాధ్యక్షులు కౌశిక్, నరేష్, మౌనిక, కుసుమాంజలి, నాయకులు ప్రగతి,ఎం.కావ్య, సూర్య, సంజయ్, భరత్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకోవాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అడ్డుకోవాలని సిఐటియు కంచరపాలెం జోన్ కార్యదర్శి ఒ.అప్పారావు డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యాన తలపెట్టిన రిలే దీక్షలు సోమవారానికి 1589వ రోజుకు చేరాయి. దీక్షల్లో సిఐటియు కంచరపాలెం జోన్ నాయకులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయడానికి కట్టుబడి ఉన్నామని ఇటీవల కేంద్ర ఉక్కు సహాయ మంత్రి శ్రీనివాస వర్మ ప్రకటించడం శోచనీయమన్నారు. ఆయన మాటలను కూటమి పాలకులు ఖండించకపోవడం దారుణమన్నారు. స్టీల్‌ప్లాంట్‌లో తొలగించిన కాంట్రాక్టు కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జోన్ అధ్యక్షులు ఎస్.శ్రావణ్ కుమార్, ఎం.ఈశ్వరరావు, బి.లక్ష్మీపతి, వి.బాబ్జీరావు, ఎన్.ప్రకాశరావు, యుఎస్ఎన్.రాజు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాలను నిర్వీర్యం చేసిన కూటమి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : రైతుభరోసా కేంద్రాలను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, రైతులకు కావాల్సిన యూరియాను వెంటనే సరఫరా చేయాలని వైసిపి జిల్లా అధ్యక్షులు కె.కె.రాజు డిమాండ్ చేశారు. సోమవారం ముఖ్య నాయకులతో కలిసి కలెక్టర్ హరేంధిరప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుభరోసా కేంద్రాలు నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాల్లో రైతులకు కావలసిన యూరియా కేటాయింపు సరిపడినంత లేదన్నారు.

మహారాజశ్రీ యలమంచిలి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No.60/2016

Between:
తెలుగుంట వెంకయ్య...వగైరాలు ..వాదులు

And :
తెలుగుంట సుబ్బారావు...వగైరాలు ..ప్రతివాదులు

To
13వ ప్రతివాది :
శ్రీమతి తెలుగుంట పార్వతి భర్త లేటు సుబ్బారావు డోర్ నెం. 9-21, రోడ్ నెం.5, గాయత్రీ నగర్, పి.ఎం.పాలెం, మధురవాడ, విశాఖపట్నం.

పై నెంబరు దావాలో కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీకు ఎన్ని పర్యాయములు దావా సమనులు మీకు పంపించిన మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకోనందున పై నెంబరు దావా సమను సర్వీసు నిమిత్తం పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. సదరు దావా వాయిదా **తేది.18-08-2025దీన** మీరు ఖుద్దున గాని, వకీలు ద్వారా పై కోర్టులో పై తేదీన హాజరు అయి మీ ఆక్షేపన తెలియజేసుకొనగలరు. లేని యెడల పై నెంబరు దావాలో మీ పరోక్షమున విచారణ జరుగునని యిందు మూలంగా మీకు తెలియజేయడమైనది.

వాయిదా తేది.18-08-2025

యలమంచిలి తే.04-08-2025 **దొడ్డ నాగేశ్వరరావు వాదులు తరపు అడ్వకేట్**

మహారాజశ్రీ యలమంచిలి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No.60/2016 IA No.208/2016

Between:
తెలుగుంట వెంకయ్య...వగైరాలు ..పిటీషనర్లు

And :
తెలుగుంట సుబ్బారావు...వగైరాలు ...రెస్పాండెంట్లు

To
13వ ప్రతివాది :
శ్రీమతి తెలుగుంట పార్వతి భర్త లేటు సుబ్బారావు డోర్ నెం. 9-21, రోడ్ నెం.5, గాయత్రీ నగర్, పి.ఎం.పాలెం, మధురవాడ, విశాఖపట్నం.

పై నెంబరు IA No.208/2016 లో మీకు ఎన్ని పర్యాయములు IA నోటీసు కోర్టు ఉత్తర్వుల మేరకు పంపించిన మీరు సదరు నోటీసులు పుచ్చుకొనకుండా తప్పించుకొనుచున్నందున సదరు IA నోటీసు మీకు అమలు నిమిత్తం పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. పై నెంబరు IA No.208/2016 OS.60/2016 పిటీషను తే.18-08-2025దీకి వాయిదా అయి ఉన్నది అందున మీరు ఖుద్దున గాని లేదా వకీలు ద్వారా పై కోర్టులో పై వాయిదా రోజున హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు కోర్టు వారికి తెలియపర్చుకొనవలెను లేని యెడల పై నెంబరు IA నందు మీ పరోక్షమున విచారణ జరుగునని యిందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

వాయిదా తేది.18-08-2025

యలమంచిలి తే.04-08-2025 **దొడ్డ నాగేశ్వరరావు పిటిషనర్లు తరపు అడ్వకేట్**

ప్రకటన

నా క్లయింటు **TATA CAPITAL LIMITED,** విశాఖపట్టణం, రిప్రజెంటెడ్ బై మేనేజర్ వారి సంజాయిషి పొంది ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా

ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని ముంత అప్పలరాజు గారు మరియు ముంత నరేష్‌గారు ది 27-06-2025న మధురవాడ సబ్ రిజిష్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు నెం. 5291/2025గురా రిజిష్టర్ కాబడిన సెటిల్మెంటు దస్తావేజు రీత్యా దాఖలు పొందిన షెడ్యూలు ఆస్తిని సర్వ, సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములతో నిర్వివాదముగా అనుభవించుచున్నారు.

ఇట్టి స్థితిలో ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని ముంత అప్పలరాజుగారు మరియు ముంత నరేష్‌గారు హామీగా ఉంచి ఋణ సౌకర్యం పొందుట కొరకు **TATA CAPITAL LIMITED,** విశాఖపట్టణం వారికి అభ్యర్ధన చేసియున్నారు.

కావున ఎవరికైననూ ఈ దిగువ షెడ్యూలు ఆస్తిపై గాని, ఎవరికైననూ, చట్టరీత్యా చెల్లదగు క్లయిములు గాని, మరియు ఏ విధమయిన అభ్యంతరములు గాని ఉన్నయెడల, వారు ఈ ప్రకటన తేది నుండి 07 రోజులలోపుగా లిఖిత పూర్వక ఆధారములతో తెలియపరచగలరు. సదరు గడువు తేదీలోగా చట్ట ప్రకారము చెల్లదగు ఎటువంటి అభ్యంతరములు గాని రాని యెడల, షెడ్యూలు ఆస్తిని నిర్వివాద ఆస్తిగా ఎంచి, నా క్లయింటు షెడ్యూలు ఆస్తిని హామీగా స్వీకరించి, ఋణ సదుపాయం కలుగజేయుదురు. ఆదర్నలా వచ్చు ఎట్టి అభ్యంతరములు, క్లయిములుగానీ, చట్టపరంగా బైండు చేయ జాలవనియు, నా క్లయింటు షెడ్యూలు ఆస్తిపై పొందు హామీ మరియు తనఖా హక్కులను భంగము చేయజాలవనియూ ఇందుమూలముగా తెలియజేయుటమైనది.

షెడ్యూలు : విశాఖపట్నం జిల్లా, మధురవాడ జాయింటు సబురిజిష్ట్రారు లాకా గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా ఎండాడ గ్రామం, రామాలయంవీధిలో యున్నటువంటిన్ని ఎండా గ్రామంలో గల గ్రామకంఠం సర్వే నెం. 76 పార్టులో ఉన్న 129 చ॥గజములు మరియు సర్వే నెం. 31/23 పార్టులో చేరిన 21 చ॥గజములున్నూ, వెరశి 150 చ॥గజములు లేక 125.41 చ॥మీ॥లు విస్తీర్ణం గల ఖాళీ స్థలమున్నూ అందలి డోరు నెం. 2-181రు మున్సిపల్ అసెస్మెంటు నెం. 1086060445రు కలిగిన 888 చ॥అ॥లు గ్రౌండ్‌ఫ్లోరు ఆర్.సి.సి. డాబాయిల్లు కలిగిన ఆస్తికి హద్దులు:

తూర్పు : రోడ్డు
దక్షిణం : గుండు వెంకటరావుగారి డోరు నెం 2-182 గల ఇల్లు
పడమర : టి.ఎస్.ఆర్. ప్రెస్టేజ్ అపార్ట్‌మెంట్
ఉత్తరం : సిమ్మ లక్ష్మణ్‌గారి డోరు ఎం. 2-180రు గల ఇల్లు

V(G) VIJAYA, Advocates
Flat No. 104, Ground Floor, Shree Ganesh Enclave, Dondaparthi, Near Yerukamamba Temple, VSP-530016 Cell : 9848282374, 8106523333, 9848286374

IN THE HONOURABLE COURT OF THE 2nd ADDITIONAL DIST CIVIL JUDGE AT SRIKAKULAM
C.M.A: 13/2023

Between:
Samaganam Durvasulu & others ......Petitioner/Appellants

And:
Gudla Kameswara Rao & others ......Respondents

NOTICE

To,
R-7: Pindi Krishnarao, S/o Late Rama Rao, age 60 years, employee in S.E. Railway, Marripalem, Vishakapatnam

Please take notice that the petitioner/Appellants filed above CMA against the respondents, and the above matter is stands posted to **28-08-2025** for your appearance, and you are to appear on aforesaid date before the Honourable 2nd Additional District Judge, Srikakulam at about **10.30 A.M** in person or through pleader, otherwise the above matter will decide against you. Hence this Notice.

G.A.V.S.S. KUMAR
S. SAIKISHORE
ADVOCATES FOR PETITIONERS
VISHAKAPATNAM, SRIKAKULAM.

IN THE HON'BLE COURT OF THE II ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT: VISAKHAPATNAM
O.S. 100/2024

Between:
State Bank of India, Kirlampudi Layout Branch, Visakhapatnam, Rep. by its Branch Manager ...Plaintiff

And:
Mr. Stephen S Laikangbam ...Defendant

SUMMONS

To, **The Defendant:**
Mr. Stephen S Laikangbam, S/o. Laikangbam Boboy Singh, aged 37 years, R/at D.No.61-4-45/C, PO-Venkannapalem, Malkapuram, Near Vignan Talent School, Visakhapatnam-11.
Also at: Rank L MUS, Ashok Block, INS Circars, Naval Base, Visakhapatnam-11

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs reliefs and the suit stands posted to **11-08-2025** for your appearance on that day **10:30 A.M.** you should appear before the afore said Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
K. VEDAVATHI,
Advocate,
Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE II ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT: VISAKHAPATNAM
O.S.1304/2022

Between:
State Bank of India, SME Centre Collectorate Compound, Maharanipeta,Visakhapatnam, Rep. by its Manager ...Plaintiff

And:
M/s. Balaji Mobile Accessories & another ...Defendants

SUMMONS

To,
D-1:M/s. Balaji Mobile Accessories Proprietor: Sri Kheda Ram, Shop No.9, Rama Arcade, Dabagardens, Visakhapatnam.
D-2: Sri Kheda Ram, S/o. Bhawa Ram, R/at D.No. 30-4-9/3, 2nd Floor, Krishna Gardens, Near Ramalayam, Visakhapatnam.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **20-08-2025** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **20-08-2025** at **10:30 A.M** in the above mentioned Hon'ble Court, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
S. SUDHEER REDDY,
Advocate
Visakhapatnam,
Cell: 9848809742.

5న స్పాట్ అడ్మిషన్లు

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల డిప్లమా కోర్సుల్లో మిగులు సీట్లకు కమర్షియల్ అండ్ కంప్యూటర్ ప్రాక్టీస్ (సిపిపి), సివిల్ ఇంజినీరింగ్ విభాగాల్లో తక్షణ ప్రవేశాలకు ఈ నెల 5వ తేదీన స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్.మురళీకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలిసెట్-2025 ప్రవేశ పరీక్ష రాయక పోయినా, టెన్త్ కంపార్ట్మెంట్ ద్వారా పాసైన విద్యార్థినులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. స్పాట్ అడ్మిషన్లు ద్వారా సీటు పొంద గోరు విద్యార్థినులకు ఎటువంటి ఉపకార వేతనం, ఫీజు రాయితీ వర్తించవని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు (పాలి సెట్ 2025 హాల్ టికెట్, ర్యాంక్ కార్డు, పరీక్షకు హాజరైనచో), టిసి, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు ఒరిజినల్, జెరాక్స్ కాపీలు, రెండు పాస్ ఫొటోలు, రూ 5,800 ఫీజుతో ఈ నెల 5వ తేదీ ఉదయం 9.30 గంటలకు కళాశాలకు హాజరు కావాలని సూచించారు.

పిజిఆర్ఎస్‌కు 9 అర్జీలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి ఒకటో జోన్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో వివిధ సమస్యలపై 9 అర్జీలు అందినట్లు జోనల్ కమిషనర్ బమ్మి అయ్యప్పనాయుడు తెలిపారు. ఇందులో ప్రజారోగ్యం, రెవెన్యూ విభాగాలకు సంబంధించి ఒక్కొక్కటి, ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి 3, పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి 4 అర్జీలు అందినట్లు పేర్కొన్నారు. వీటిని తదుపరి చర్యల నిమిత్తం ఆయా విభాగాల అధికారులకు పంపించినట్లు ఆయన తెలిపారు

అక్రమ క్వారీపై ఫిర్యాదు

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ లక్ష్మీ భవాని అనుచరులు ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ క్వారీ నిర్వహిస్తున్నారని ఆ గ్రామానికి చెందిన టి.రమేష్, బి.అప్పలనాయుడు సోమవారం విశాఖపట్నం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు పత్రాలను స్థానిక తహశీల్దార్ ఆనందరావుకు అందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

సమస్యలపై పారిశుధ్య కార్మికుల ఆందోళన

ప్రజాశక్తి- భీమునిపట్నం : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జివిఎంసి నాలుగో వార్డు పరిధిలో ఉన్న పారిశుధ్య కార్మికులు సోమవారం జోనల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్.మూర్తి మాట్లాడుతూ, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఇచ్చే అరకొర వేతనాలతో జీవనం కష్టతరం అవుతున్నప్పటికీ, మూడు నెలలుగా వేతనాలు ఇవ్వకుంటే పారిశుధ్య కార్మిక కుటుంబాలు ఎలా జీవిస్తాయని అధికారులను ప్రశ్నించారు. వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని, లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం జోనల్ కమిషనర్ బమ్మి అయ్యప్పనాయుడుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్.అప్పలనాయుడు, పంపాన సూర్యనారాయణ, ఎన్.అప్పారావు, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న పారిశుధ్య కార్మికులు

రైతుల కళ్లల్లో ఆనందమే ప్రభుత్వ లక్ష్యం

ఎఎంసి పాలక వర్గం ప్రమాణ స్వీకారోత్సవ సభలో ఎమ్మెల్యే గంటా

ప్రజాశక్తి -భీమునిపట్నం : రైతుల కళ్లల్లో ఆనందం నింపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ గౌరవాధ్యక్షులుగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో పాటు చైర్మన్‌గా కురిమిన రామస్వామినాయుడు, వైస్ చైర్మన్‌గా పిన్నింటి జగన్నాథంతో పాటు 13 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ యార్డు ఆవరణలో సోమవారం జరిగిన సభలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన విధంగానే అన్నదాత సుఖీభవ పథకం అమలు చేశామని వివరించారు. రైతాంగం సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సమాజంలో వివిధ చేతి వృత్తుల వారు తయారు చేసిన సరుకుకు స్వయంగా ధర నిర్ణయించుకునే పరిస్థితి ఉందని, కానీ ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు మద్దతు ధర నిర్ణయాధికారం రైతుకు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ కమిటీ విధి విధానాలు, అభివృద్ధికి గల అవకాశాలపై త్వరలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ ప్రాంత రైతాంగం అభివృద్ధి, వారి సమస్యల పట్ల దృష్టి సారించాలని పాలక వర్గానికి సూచించారు. ఎమ్మెల్సీ డి.రామారావు, మాజీ మంత్రి పడాల అరుణ, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పంచకర్ల సందీప్, జెడ్‌పిటిసి సభ్యుడు గాడు వెంకటప్పడు, టిడిపి మండల అధ్యక్షులు డిఎఎన్.రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

ఆనందపురంలో రైతుబజార్ ఏర్పాటుకు కృషి : కురిమిన

ఆనందపురం : ఆనందపురం కూడలిలో రైతు బజార్ ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటానని భీమిలి మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ కురిమిన రామస్వామి వెల్లడించారు. సోమవారం భీమిలి మార్కెట్ యార్డులో నిర్వహించిన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపడతామని పేర్కొన్నారు. రైతులు నేరుగా తమ పంటలు అమ్ముకునే విధంగా ఆనందపురంలో రైతుబజార్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

ప్రజల సంక్షేమమే కూటమి ధ్యేయం

ఎమ్మెల్యే వెలగపూడి



ముఖ్యమంత్రి సహాయనిధి అందజేస్తున్న టిడిపి నాయకులు, ఎమ్మెల్యే వెలగపూడి

ప్రజాశక్తి - ఆరిలోవ : ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. జివిఎంసి 13వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ, టిడిపి వార్డు అధ్యక్షులు పొత్రకండ ధర్మారావు ఆధ్వర్యాన సోమవారం సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, టిడిపి యువ నాయకులు వెలగపూడి ప్రతాప్ రుద్ర పాల్గొని ముందుగా దుర్గాబజార్ వద్ద గల ఎన్‌టిఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును బాధితునికి అందజేశారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలుచేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని, అమలు చేయబోయే పథకాలపై ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచిపెట్టారు.

కాలనీలోని సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యల్లమిల్లి సురేష్, తురకపూడి బాలస్వామి, నల్లాని వరలక్ష్మి, పిఐ.బాలరాజు, అడ్డారి రమణ, వడిసెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అవకాశాలను అందిపుచ్చుకోవాలి

ప్రజాశక్తి -తగరపువలస : ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎన్నో ఉద్యోగావకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని విజయనగరం జెఎన్‌టియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ హెచ్‌ఒడి డాక్టర్ సిహెచ్.బిందుమాధురి విద్యార్థులకు సూచించారు. స్థానిక అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో ప్రథమ ఏడాది విద్యార్థులకు సోమవారం ఇండక్షన్ మీట్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ బిందు మాధురి హాజరై మాట్లాడుతూ, ఎంచుకున్న రంగంలో పట్టు సాధించాలని, ప్రతి అంశంలోనూ నైపుణ్యం పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఆలోచనలు నూతనంగా, అద్భుతంగా ఉండాలన్నారు. టైమ్ మేనేజ్‌మెంట్, కెరీర్ ప్లానింగ్, ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రాధాన్యతను వివరించారు. విశాఖ టెక్ లీడ్ ఎక్స్‌పర్ట్ ఇన్ ఎఐ, డ్రివెన్ డెవలప్‌మెంట్ ప్రతినిధి సింగంపల్లి వాసు మాట్లాడుతూ, ఉద్యోగం సాధించాలంటే కమ్యూనికేషన్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్, పైథాన్, జావా, మిషన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి కోర్సులపై అవగాహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు. బ్రహ్మ కుమారీ మాధురి, అవంతి విద్యా సంస్థల డైరెక్టర్ ఎ.చంద్రశేఖర్, ప్రిన్సిపల్ బి.మురళీకృష్ణ, అధ్యాపకులు, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

గంజాయి నిందితుల అరెస్టు

ప్రజాశక్తి-గొలుగొండ: పరారీలో ఉన్న ముగ్గురు గంజాయి నిందితులను అరెస్టు చేసినట్లు కృష్ణదేవిపేట ఎస్సై వై.తారకేశ్వరరావు తెలిపారు. 2021లో నమోదైన గంజాయి కేసులో విజయవాడకు చెందిన చిన్ను, గుమ్మిడి సందీప్, చందు విక్రమ్‌లు పరారీలో ఉన్నారన్నారు. ఈ మేరకు వారిని విజయవాడలో అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చామన్నారు. దీంతో ఈ నెల 18వరకుి కోర్టు రిమాండ్ విధించినట్లు చెప్పారు.

ప్రతిభ చూపిన విద్యార్థులు

కరాటేలో ప్రతిభ

ప్రజాశక్తి-ఆనందపురం: గాజువాకలోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన 23వ చాంపియన్‌షిప్ పోటీల్లో ఆనందపురం మండలానికి చెందిన విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరచి మెడల్స్ సాధించారు. ఆనందపురం గ్రామానికి చెందిన కుప్ప రేవంత్ కుమార్ ఖాతా విభాగంలో సిల్వర్, కుమిటీ విభాగంలో సిల్వర్ మెడళ్లు సాధించాడు. ఖాతా విభాగంలో ముడసల సిద్ధు, బోద హర్ష, సెనగం సంజయ్ బ్రాంజ్ మెడళ్లు, కె నిఖిలేష్, కుప్ప మనోజ్ సిల్వర్ మెడల్ సాధించారు. కుమిటీ విభాగంలో సెనగం సంజయ్, కుప్ప మనోజ్ బ్రాంజి మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు కరాటే కోచ్ వెంకటరమణకు కృతజ్ఞతలు తెలియజేశారు.

తాగు నీరు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

- సచివాలయ ఉద్యోగులకు ఆర్‌డిఒ సూచన

ప్రజాశక్తి -భీమునిపట్నం : గ్రామ సచివాలయం పరిధిలో తాగు నీరు, పారిశుధ్యం సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సచివాలయ ఉద్యోగులకు స్థానిక ఆర్‌డిఒ సంగీత్ మాధుర్ సూచించారు. భీమిలి మండలం, మూలకుద్దు గ్రామ సచివాలయాన్ని సోమవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం అమలు ఎలా ఉందో విద్యార్థులనడిగి తెలుసుకున్నారు. వంట గదిని పరిశీలించారు. అంగన్వాడీ, వెల్నెస్ సెంటర్‌ను పరిశీలించారు. ఆర్‌డిఒ వెంట తహశీల్దార్ పైలా రామారావు, మూలకుద్దు సర్పంచ్ కొయ్య రామకృష్ణారెడ్డి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) మంగళగిరి కోర్టు నందు
O.S.No.54/2018

బిట్వీన్ :
బుడ్డి హరి కిరణ్ మరియు ఇతరులు ..... వాదులు
ఎదురు
బుడ్డి వేంకటేశ్వర రావు మరియు ఇతరులు ..... ప్రతివాదులు

To,
D18. Koppakula Saritha, W/o Satya Narayana, House No.7-44-88/2, Revenue Ward No.4, Sangivalasa, BHEEMILI 531 163, BHEEMILI D.M.C., VISAKHAPATNAM DISTRICT.

యిందుమూలముగా మీకు తెలియుచేయునది ఏమనగా ఈ దావాలోని వాదులు, పై నం. దావాలో మిమ్ములను ప్రతివాదులుగా చూపించి తమ పరిహారము కొరకు మీకు అనేక పర్యాయములు కోర్టు ద్వారా నోటీసులు పంపిన ను మీరు తీసుకొనకపోవుట వలన పై కోర్టు వారు మీకు ఈ పేపర్ ద్వారా తెలియచేయమని ది. 28.08.2025 కు వాయిదా యిచ్చియున్నారు. కావున ఆ రోజున మీరు స్వయముగా కానీ లేదా మీ ప్లీడరు ద్వారా కానీ పై కోర్టులో హాజరై మీ తరపు వాదనలు తెలియచేయవలెను. లేని యెడల మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు పై దావాను తీర్మానించగలరు.

శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము
వాయిదా తేది:28.08.2025
మంగళగిరి

పొట్లూరి శరత్ చంద్ర ప్రసాద్
వాదుల తరపు న్యాయవాది

IN THE HONOURABLE COURT OF THE VI ADDITIONAL SENIOR CIVIL JUDGE AT:: VISAKHAPATNAM
E.P. 31/2023 in O.S.No: 463/2017

Between:
M. Rajaiah ... D.Hr/Plaintiff
And:
B.Chinna Rao ... J.Dr/Defendant

NOTICE

J.Dr/Defendant:
Buradavalasa Chinna Rao
S/o. Buradavalasa Appa Rao
@ lachum, Hindu,
aged: 56 years, D.No: 39-9-41,
Tenneti nagar, Industrial Estate,
Madhavadhara, Visakhapatnam.
Cell: 9652276968

Please take notice Under Order 21 Rule 64 of C.P.C, in the above matter as the D.Hr had filed the above case for recovery of Decree amount. You are hereby summoned to appear before the court either in person or by authorized Advocate on **13-08-2025 at 10.30 A.M**, and if you fail to appear, the proceeding will be done/followed, in your absence.

G.K.P.REDDY,
Advocate,
GF-2, Creative Towers,
Maddilapalem,
Visakhapatnam -13
Cell: 9848083731

Visakhapatnam
Date: 04.08.2025

మహారాజశ్రీ యలమంచిలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. 548/2018 O.S. 94/2018

వాది: మోటూరు వరలక్ష్మి
ప్రతివాద్లు: యడ్ల పైడితల్లి అనే అమ్మోజమ్మ వగైరాలు
9వ ప్రతివాది/రెస్పాండెంట్:
యడ్ల సాయికుమార్ అనే జయంత్
తండ్రి రామారావు, వయస్సు 25 సం॥లు
ప్లాట్‌నెం.203, సింహాద్రి రెసిడెన్సీ
సుజాత ఆసుపత్రి వద్ద, డ్రైవర్స్‌కాలనీ,
పాతగాజువాక, విశాఖపట్నం.

ప్రచురణ

పై నెంబరు దావాలో 9వ ప్రతివాది/రెస్పాండెంట్‌కు పలు పర్యాయములు కోర్టు ద్వారా, రిజిష్ట్రీ పోస్టు ద్వారానమన్ను నోటీసు పంపించిన సదరు సమను/నోటీసు పర్సనల్‌గా Serve కానందు ఈ పేపరు పబ్లికేషన్ మూలముగా 9వ ప్రతివాది/రెస్పాండెంట్‌కు సమను/నోటీసు Serve చేయుటలో ఏమైనా ఆక్షేపణలు వుంటే **తే:18-8-25దీన** పై కోర్టు వారి ఎదుట **ఉదయం 10-30 గంటలకు** హాజరై తమ యొక్క ఆక్షేపణలు తెలియ చేయవలెను. లేనియెడల తమ పరోక్షమున తీర్మాణము చేయడమగును.

A.PRABHAKAR REDDY
S.APPARAO Advocates,
Flat No.002, ABHIMANYU Apts.,
KDPM HIGH SCHOOL Rd.,
EAST POINT COLONY,
VISAKHAPATNAM-17.
Cell No: 9339829999

రక్తదానం చేసిన విద్యార్థులతో యాజమాన్య ప్రతినిధులు

'ఆదర్శ్' రక్తదాన శిబిరానికి స్పందన

ప్రజాశక్తి-పెందుర్తి: స్థానిక ఆదర్శ్ డిగ్రీ కాలేజీలో సోమవారం విశాఖ బ్లడ్ సెంటర్, ఆదర్శ్ ఎన్ఎస్ఎస్ 1, 2, 3 యూనిట్ల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 11 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ టి.థియోఫిలస్ మాట్లాడుతూ, ఆదర్శ్ డిగ్రీ కాలేజీలో ప్రతి 6 నెలలకోసారి ఇటువంటి రక్తదాన కార్యక్రమం ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎన్ఇ.ఫ్లోరా, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, విశాఖ బ్లడ్ సెంటర్ ప్రాజెక్టు డైరెక్టర్ డి.రామ్, రవిశంకర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.ప్రజ్ఞత, టెక్నికల్ మేనేజర్ బివిఎ.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కాలువలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

పూడికతీత పనులు పూర్తి చేయాలి

ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

ప్రజాశక్తి -మధురవాడ : జివిఎంసి 7వ వార్డు పరిధి చంద్రంపాలెం జాతీయ రహదారి పక్కన ఉన్న డ్రెయిన్లలో పూడికతీత పనులు రెండు నెలల్లో పూర్తి చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశించారు. మురుగుతో నిండిపోయిన డ్రెయిన్లను మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మితో కలిసి సోమవారం పరిశీలించారు. అనేక ఏళ్లుగా పూడిక తీయకపోవడం వల్ల 3 అడుగుల మేర వ్యర్థాలు మేట వేశాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రూ.75 లక్షలతో డ్రెయిన్లు శుభ్రం చేసే పనులను మనుషులతో చేయించడం వల్ల ఆలస్యమవుతుందని అనుకుంటే అవసరమైతే మెషీన్లను వినియోగించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అపార్ట్‌మెంట్‌ల నుంచి వచ్చే వాడుక నీటిని జివిఎంసి డ్రెయిన్లలో కలపడాన్ని అడ్డుకునే వారి పట్ల కఠినంగా ఉండాలని పేర్కొన్నారు. తాగునీరు సరఫరా సరిగా లేదని స్థానికులు తెలియజేయగా.. అందరికీ మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. జాతీయ రహదారికి సర్వీస్ రోడ్డుకు మధ్యలో ఉన్న డివైడర్‌లో 2 నుంచి 3 అడుగులు సర్వీస్ రోడ్డులో కలిపితే ట్రాఫిక్ సమస్య కొంత పరిష్కారమవుతుందని.. ఆ దిశగా ఆమోదయోగ్య ప్రతిపాదన సిద్ధం చేయాలని సూచించారు. చంద్రంపాలెంలో నిర్మించిన బస్ షెల్టర్ల వద్ద బస్సులు ఆపడం లేదని మహిళలు ఫిర్యాదు చేయగా ఆర్‌టిసి ఉన్నతాధికారులతో మాట్లాడి అన్ని బస్సులు ఆగేట్టు చేస్తానని హామీ ఇచ్చారు.

ఎండాడ భూ కుంభకోణంపై 2 నెలల క్రితమే లేఖ రాశా

ఎండాడలో మాజీ సైనికోద్యోగి భూమి విషయంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు లేఖ గురించి మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, తాను రెండు నెలల క్రితమే ఈ భూమిపై వస్తున్న ఆరోపణలపై విచారణ చేయాలని జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశానన్నారు. తప్పు చేసిన వారికి తగిన శిక్ష ఉండాలని, భూ కుంభకోణంపై అధికారులు నిగ్గు తేల్చాల్సి ఉందని గంటా తెలిపారు. కార్యక్రమంలో జివిఎంసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతిరాజు, కార్పొరేటర్ పిల్లా మంగమ్మ, పిల్లా వెంకట్రావు, అచ్యుతరావు, గరే గుర్నాథ్, జానకిరామ్, నాగోతి సత్యనారాయణ, రమణ, మామిడి దుర్గారావు, బోయి శ్రీను, నాగోతి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

కొవ్వాడలో 250 ఎకరాల భూ సేకరణ

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని కొవ్వాడ గ్రామం సర్వేనెంబర్ 237లో ఉన్న నడ్డి కొండ ప్రాంతంలో 250 ఎకరాలు భూమిని ల్యాండ్ పూలింగ్ కింద సేకరిస్తున్నామని పద్మనాభం తహశీల్దార్ ఆనందరావు సోమవారం తెలిపారు. పంచాయతీలో భూ సేకరణపై సచివాలయంలో నోటీసులు అంటించి గ్రామంలో ఉన్న రైతులకు తెలియజేస్తామన్నారు.

స్మార్ట్ మీటర్ల భారాలు వద్దు

విడిఆర్ గొడౌన్స్ వద్ద మాట్లాడుతున్న పి.పైడిరాజు, ఆర్.లక్ష్మణమూర్తి

నర్సీపట్నంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు

ప్రజాశక్తి- యంత్రాంగం

ములగాడ : అదాని స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ డాక్ యార్డు పరిధి విడిఆర్ గొడౌన్స్ వద్ద ముఠా కార్మికులు గేటు ముందు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విడిఆర్ గొడౌన్స్ అధ్యక్షులు పి.పైడిరాజు మాట్లాడుతూ, విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఎన్నికల సమయంలో కూటమి నాయకులు వాగ్దానం చేసి ట్రూఅప్ సర్దుబాటు ఛార్జీల పేరుతో భారాలు వేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మల్కాపురం జోన్ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణమూర్తి, కె.పెంటారావు, సత్యారావు, విడిఆర్ గొడాన్స్ నాయకులు వి.సత్యనారాయణ, పి.రమణ, కర్రెయ్యనాయుడు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లను ప్రదర్శిస్తున్న తోకాడ సమైక్య అపార్ట్‌మెంట్ వాసులు

గాజువాక : అదాని స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని కోరుతూ సిపిఎం గాజువాక జోన్ కమిటీ ఆధ్వర్యాన సోమవారం పాత గాజువాక నుండి కొత్త గాజువాక వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీనుద్దేశించి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం.రాంబాబు మాట్లాడుతూ అదాని స్మార్ట్ మీటర్ వల్ల కరెంటు బిల్లు ఎక్కువ మొత్తంలో వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ప్రజాసంఘాల నాయకులు ఎ.లోకేష్, పద్మ, కె.సంతోషం, పి.యశోద, రాణి, బి.అప్పారావు, డి.అప్పారావు, కె.అవతారం పాల్గొన్నారు.

పెదగంట్యాడ సోమవారం వారపు సంతలో సిపిఎం స్టీల్ జోన్ కమిటీ ఆధ్వర్యాన ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం స్టీల్ జోన్ కార్యదర్శి పి.శ్రీనివాసరాజు, నాయకులు డి వెంకటరావు, బి.గురప్ప, జి.శ్రీనివాసరావు, నమ్మి రమణ, టివికె.రాజు, పాల అప్పలరెడ్డి, సిహెచ్.రాముడు, సింహాచలం, సురేష్ పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లు వ్యతిరేకిస్తూ సమైక్య అపార్ట్‌మెంట్‌లో పోస్టర్లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సమైక్య అపార్ట్‌మెంట్ ప్రెసిడెంట్ జె.రామన్న, సెక్రటరీ శ్రీనివాస్‌చౌదరి, వైస్ ప్రెసిడెంట్ ఎం.వెంకటేశ్వరరావు, బి.తౌడన్న, గ్రీన్ లైఫ్ అపార్ట్‌మెంట్ ప్రెసిడెంట్ కె.జగదభిరాముడు, స్వర్ణ సాయి ఎన్‌క్లేవ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, సెక్రటరీ శ్రీధరన్, సిరి అపార్ట్‌మెంట్ శివకుమార్, పవన్, వాసు పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్: స్మార్ట్ మీటర్లను తక్షణమే నిలిపివేయాలని సిపిఐ, సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం నిరసన చేపట్టారు. నర్సీపట్నం ఇండోర్ సబ్ స్టేషన్ ముందు నిరసన చేపట్టి పాల్గాట్ సెంటర్ నుంచి అబీద్ సెంటర్ వరకు ర్యాలీగా వెళ్ళారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు మాట్లాడుతూ, స్మార్ట్ మీటర్లను బిగిస్తే ఉచిత విద్యుత్తు సబ్సిడీ సౌకర్యం ఉండదన్నారు. స్మార్ట్ మీటర్లతో ప్రతి గంటకి రీడింగ్ తీసి, బిల్లు వేస్తారన్నారు. రోజులో అత్యధికంగా వాడిని సమయంలో అదనంగా భారాల్లో మోపే అవకాశం ఉందన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం ఆదానితో చేసుకున్న స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని వ్యతిరేకించిన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొనసాగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాయన్నారు. ఇప్పటికే విద్యుత్ రెగ్యులేటర్ కమిటీ అథారిటీ అనుమతితో 12 వేల కోట్లు అదనంగా భారం మోపెందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధపడిందన్నారు. చిన్నపాటి నివాస గృహాలకు, వ్యాపారస్తులకు వేల రూపాయల్లో బిల్లులు స్మార్ట్ మెటల్ బిగించిన తర్వాత వస్తున్నాయన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, మాకిరెడ్డి రామానాయుడు మాట్లాడుతూ ఈ స్మార్ట్ మీటర్లను బిగిస్తే ఈ సబ్సిడీ సౌకర్యం ఉండదన్నారు. ప్రజలు స్మార్ట్ మేటర్లు వ్యతిరేకించి పోరాటంలో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు, ఈ.చిరంజీవి, ఎల్ గౌరీ, సూర్యప్రభ, ఎల్ గౌరీ, గురు బాబు, మర్రి బాబులు, గంగాభవాని, కే.లక్ష్మి, చిన్ని నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కె. కోటపాడు :మండలంలోని కింతాడ శివారు జోగన్నపాలెం గ్రామంలో సిఐటియు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలు పంచుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి ఇ.నాయుడుబాబు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ ఈ నెల 5న విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద జరుగు ధర్నా జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో బండారు అప్పలనాయుడు, కుబిరెడ్డి సన్నిబాబు, బండారు పాత్రుడు కుబిరెడ్డి వెంకీ నాయుడు, రెడ్డి అప్పలనాయుడు పాల్గొన్నారు.

కె.కోటపాడు మండలం జోగన్నపాలెంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

పాత గాజువాకలో ర్యాలీ చేస్తున్న నాయకులు

పెదగంట్యాడ వారపు సంతలో అవగాహన కల్పిస్తున్న సిపిఎం నాయకులు

స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి -గాజువాక : స్టీల్‌ప్లాంట్‌లో తొలగించిన 5000 మంది కాంట్రాక్టు కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని బిహెచ్‌పివి ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నాయకులు డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు కార్మికుల ఉపాధి రక్షణకు సిఐటియు పోరుబాటకు సంబంధించిన పోస్టర్‌ను సోమవారం భెల్ సిఐటియు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి జిటిపి.ప్రకాష్ మాట్లాడుతూ, స్టీల్ యాజమాన్యం, ప్రభుత్వం కలిపి కాంట్రాక్టు కార్మికులను ఇలా తొలగించడం దుర్మార్గమన్నారు. వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే స్పందించి వారికి తగు న్యాయం చేయాలని కోరారు. యూనియన్ నాయకులు ఎస్.జగన్నాథరావు మాట్లాడుతూ, తొలగించిన కార్మికులను వెంటనే ఉద్యోగంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న, కార్మిక వ్యతిరేక చర్యలను యావత్తు కార్మిక వర్గం ఖండిస్తుందన్నారు. స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు కార్మికులకు భెల్ సిఐటియు పూర్తి మద్దతు తెలుపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కె.నారపరెడ్డి, పి.కనకారావు, ఆర్.జనార్ధనరావు, జి.అచ్చన్ననాయుడు, పి.శివరాం, ఎస్.అప్పారావు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న భెల్ సిఐటియు నాయకులు

న్యాయవాదులకు మార్గదర్శి వడ్లమాని

ప్రజాశక్తి-విశాఖ లీగల్ : న్యాయవాదులకు వడ్లమాని శ్రీరామమూర్తి జీవితం మార్గదర్శకమని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ ఎం.నారాయణరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కోర్టు నూతన భవన ప్రాంగణం సమావేశ మందిరంలోని ప్రముఖ న్యాయవాది వడ్లమాని శ్రీరామమూర్తి చిత్రపటాన్ని జస్టిస్ నారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్లమాని జూనియర్‌గా ఎన్నో విషయాలను నేర్చుకున్నట్లు చెప్పారు. భాషా పాండిత్యం, న్యాయ శాస్త్రం మెళకువలు శ్రీరామ్ మూర్తి సొంతమన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు మాట్లాడుతూ ఓ సీనియర్ న్యాయవాది న్యాయవ్యవస్థకు దిక్సూచిగా పేర్కొన్నారు.

బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలి

• కలెక్టర్‌కు సిపిఎం జిల్లా కమిటీ లేఖ • ప్రజలను బెదిరిస్తున్న సిఐని సస్పెండ్ చేయాలని డిమాండ్ • గుర్రాజుపేటలో నిర్వాసితుల నిరసన

ప్రజాశక్తి-అనకాపల్లి : ఇఐఎ నివేదికలో తప్పుడు సమాచారంతో ప్రజల జీవితాలకు హాని తలపెట్టిన బల్క్‌డ్రగ్ పార్కుకు ఈనెల 6న నిర్వహించే పర్యావరణ ప్రజాభిప్రాయసేకరణను రద్దు చేయాలని, తక్షణమే బల్క్ డ్రగ్ పార్కు లే అవుట్ నిర్మాణ పనులు నిలిపివేయాలని సిపిఎం జిల్లా కమిటీ కోరింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు. నక్కపల్లి మండలం, పెదతీనార్ల, సిహెచ్‌ఎల్ పురం, ఉపమాక, రాజయ్యపేట, నర్సాపురం, ఎస్.రాయవరం మండలం గుడివాడలో 1270.80 ఎకరాల్లో ప్రజల అభిప్రాయాలు, ఆకాంక్షలను కాదని పర్యావరణ ప్రజాభిప్రాయసేకరణ చేపట్టడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రయివేటు వ్యక్తులకు అనుచిత లబ్ధి చేకూర్చేందుకు బలవంతపు భూ సేకరణకు ప్రజాభిప్రాయసేకరణ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బల్క్ డ్రగ్ పార్కులో వచ్చే ఫార్మా పరిశ్రమల్లో రసాయన ప్రక్రియలలో వచ్చే వాయువులను ఉమ్మడి పొగ గొట్టం ద్వారా బయటకు వదలనున్నట్లు ఇఐఎ నివేదికలో పేర్కొన్నారన్నారు.. వాస్తవానికి వెలువడుతున్న ద్రావకాలను చల్లబర్చి ద్రవీకరించి సేకరిస్తారే గానీ గొట్టం ద్వారా పంపరని, కానీ ఇఐఎ నివేదిలో తప్పుడు సమాచారం పొందుపర్చారన్నారు విశ్వసనీయత లేని, మోసపూరిత అంశాలు అనేకం ఇఐఎ నివేదికలో ఉన్నాయని, దీని ఆధారంగా సేకరించే ప్రజాభిప్రాయ సేకరణను రద్దు చేయాలని కోరారు. ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని, అనుకూలంగా మాట్లాడాలని, అభ్యంతరాలు చెబితే కేసులు తప్పవని నక్కపల్లి సిఐ, పోలీసులు గ్రామాలకు వచ్చి నిర్వాసితులను బెదిరించడం దుర్మార్గమన్నారు. ప్రజలను భయ బ్రాంతులకు గురిజేస్తున్న సిఐని తక్షణమే సస్పెండ్ చేయాలని . సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శంకర్రావు డిమాండ్ చేశారు.

గుర్రాజుపేటలో సిపిఎం ఆధ్వర్యాన నిర్వాసితుల నిరసన

గుర్రాజుపేటలో నిర్వాసితుల నిరసన

ఎస్ రాయవరం : బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటుకు ఈనెల 6న నక్కపల్లిలో జరపతలపెట్టిన ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలో గుర్రాజుపేట గ్రామంలో నిర్వాసితులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ గుర్రాజుపేటలో భూములు ఇవ్వకపోయినా బల్క్ డ్రగ్స్ పార్క్ ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు, పర్యావరణానికి, ప్రజారోగ్యానికి హాని కలిగించే బల్క్‌డ్రగ్ పార్కు ఏర్పాటుకు భూములు ఇచ్చే ప్రసక్తే లేదని నిర్వాసితులు తేల్చి చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎం.సత్యనారాయణ ఎం.రాజేష్, దాట్ల రామరాజు, వెంకపతిరాజు, మహాదేవ్, గోవింద్, రమణ, అప్పలరాజు, మంగ, బంగారమ్మ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో బాలసరస్వతి ప్రతిభ

బోసిబాల్ క్రీడాకారిణిని అభినందిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-.అనకాపల్లి : జాతీయస్థాయి బోసిబాల్ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన రావికమతం మండలం మానసిక వికలాంగ విద్యార్థిని నక్కరాజు బాల సరస్వతినిఅనకాపల్లి సమగ్ర శిక్ష కార్యాలయంలో సోమవారం సమగ్ర శిక్ష జిల్లా ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ ఆర్ జయప్రకాష్, జిల్లా సహితవిద్య సమన్వయ అధికారి బిఆర్‌వి రామకృష్ణ నాయుడు, చిన గుమ్మలూరు హైస్కూల్ హెచ్‌ఎం బి.శకుంతల అభినందించారు.
ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బిలాస్‌పూర్ అటల్ బిహారీ వాజ్‌పేయి వర్సిటీలో జరిగిన జాతీయ స్థాయి స్పెషల్ ఒలింపిక్ భారత్ బోసిబాల్ గేమ్ ఛాంపియన్ షిప్ క్రీడా పోటీల్లో బాల సరస్వతి అద్భుతంగా ఆడి నాలుగో స్థానంలో నిలిచిందని కొనియాడారు..బాలసరస్వకి ప్రత్యేక శిక్షణ అందించి కృషిచేసిన ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు, జగన్నాథ నాయుడులను అభినందించారు.

ఉప్పుటేరు భూములను ఎపిఐఐసికి కేటాయించొద్దు

ప్రజాశక్తి-అనకాపల్లి : సిఆర్‌జెడ్ నిబంధనలకు విరుద్ధంగా అచ్యుతాపురం మండలం, పూడిమడక సర్వే నెంబర్ 139లో 120.67 ఎకరాల ఉప్పుటేరు భూములను ఎపిఐఐసికి బదలాయించాలన్న ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. పార్టీ జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శంకరరావు విడుదల చేసిన సర్వే నెంబర్ 113లో 45.48 ఎకరాలు, 139లో 120.67 ఎకరాలు ఎపిఐఐసికి బదలాయిస్తూ పంచాయతీ ఆమోదం కోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేయడం సరికాదన్నారు. ఉప్పుటేరు భూములను ఏ అవసరాలకు వినియోగిస్తారు? ప్రజలు, పర్యావరణంపై ఎటువంటి ప్రభావం పడుతుందని ఇఐఎ నివేదిక తయారుచేయాల్సి ఉందన్నారు. దానికి విరుద్ధంగా పారిశ్రామికాభివృద్ధి పేరుతో ఉప్పుటేరు భూములను ఎపిఐఐసికి బదలాయించి వ్యాపారం చేయాలనుకోవడం దుర్మార్గమన్నారు. ఉప్పుటేరు భూములను స్థానిక మత్స్యకారులకు కేటాయించాలని డిమాండ్ చేశారు.

క్షేత్రస్థాయిలో అర్జీలను పరిష్కరించాలి

ప్రజాశక్తి- అనకాపల్లి : పిజిఆర్‌ఎస్‌లో వచ్చిన అర్జీలను అధికారులు వ్యక్తిగతంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిష్కరించాల జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పిజిఆర్‌ఎస్‌లో జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, డిఆర్‌ఒ వై. సత్యన్నారాయణరావులతో కలిసి, ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి అర్జీ తీసుకున్న వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరిష్కరించిన, పరిష్కారం కాని అర్జీల పరిష్కారచర్యలపై అర్జీదారులకు వివరించాలన్నారు. అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి నిర్ణిత సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు, అర్జీదారులు తమ అర్జీల సమాచారం కోసం 1100 కాల్ చేసి తెలుసుకోవచ్చని సూచించారు. సోమవారం పిజిఆర్‌ఎస్‌లో 284 అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో ప్రత్యేక ఉప కలెక్టర్లు ఎస్ సుబ్బలక్ష్మి, రామమణి, సిపిఒ జి.రామారావు, హౌసింగ్, డిఆర్‌డిఎ, డ్వామా పీడీలు శ్రీనివాస్, శచిదేవి, పూర్ణిమ దేవి, జిల్లా పరిషత్ సిఇఒ నారాయణ మూర్తి, డిఎంహెచ్‌ఒ డాక్టర్ ఎం. హైమావతి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి వి.సుధీర్ పాల్గొన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న అధికారులు

పతక విజేతలకు అభినందన

క్రీడాకారులను అభినందిస్తున్న ఎమ్మెల్యే రాజు

ప్రజాశక్తి -చోడవరం : జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో బంగారు పతకాలు సాధించిన చోడవరం క్రీడాకారులను స్థానిక ఎమ్మెల్యే కెఎస్‌ఎస్‌ఎన్.రాజు సోమవారం తన కార్యాలయంలో అభినందించారు. ఇటీవల విజయవాడ మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 10వ ఓపెన్ జాతీయ స్థాయి తైక్వాండో క్యొరుగి, పూమ్ సే పోటీల్లో ఉమ్మడి విశాఖ జిల్లా క్రీడాకారులు బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించగా, అనకాపల్లి జిల్లా చోడవరానికి చెందిన చుక్కల లాస్య, ఎం.రవిచంద్రలకు ఒకటేసి స్వర్ణ, రజత పతకాలు, ఎం.శరణ్య రెండు రజత పతకాలుచ వి,శవివర్ధన్‌కుమార్, ఎన్.రిషితాంజాలి, బి పార్నిక అరోహి లకు రెండేసి కాంస్యాలు, ఎన్.కేశవర్ధన్, వి ఇషిత శారద, షేక్ సభీన ఆజ్మీ కాంస్య పతకాలు సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారులతోపాటు సీనియర్ కోచ్ కె ప్రదీప్ కుమార్, కోచ్ శేఖర్‌లను ఎమ్మెల్యే రాజు అభినందించారు.కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పల్లం మురళీకృష్ణ, ఉపాధ్యాయులు బివి కిషోర్, సింహాచలం, రాము, కోచ్‌లు అర్రెపు శ్రీను, మహేష్, దేవర అప్పలరాజు, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉత్తమ పిఎసిఎస్‌గా దుర్గాంబ సొసైటీ

అవార్డు స్వీకరిస్తున్న సొసైటీ సిఇఒ రమణ

ప్రజాశక్తి-సబ్బవరం : ఎపి ప్రాథమిక వ్యవసాయ కోఆపరేటివ్ సొసైటీ బ్యాంకు స్థాపించి 62 ఏళ్ల పూర్తయిన సందర్భంగా రాష్ట్రంలోని ఉత్తమ పిఎసిఎస్‌లకు పురస్కారాలను అందజేశారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో 2023- 24 సంవత్సరానికి ఉత్తమ పిఎసిఎస్‌గా సబ్బవరం దుర్గాంబ సొసైటీ ఎంపిక కాగా, సొసైటీ సిఇఒ గొంప రమణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెంనాయుడు నుంచి అవార్డును స్వీకరించారు.

రైతు సమస్యలను పరిష్కరించండి

కోటవురట్ల : వ్యవసాయ ఆధారిత ప్రాంతాల్లో రైతన్నలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని పిఎసిఎస్ అధ్యక్షులు వేచాలపు జనార్ధన్ కోరారు. సోమవారం అమరావతిలో పిఎసిఎస్ అధ్యక్షుల ఆత్మీయ సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు విన్నవించారు. ఆర్థికంగా సామాజికంగా ఇబ్బందులు పడుతున్న రైతులకు ప్రభుత్వపరంగా సహకారం అందించాలని, రైతు ఉత్పత్తులకు కొనుగోలు, గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు.

నారు ఎండిపోతుంటే.. నీటి తీరువాకు ఒత్తిడి

మాట్లాడుతున్న రైతు సంఘం నేత బ్రహ్మజీ

ప్రజాశక్తి- మునగపాక: వర్షాలు, సాగునీరు లేక వరినారుమళ్లు ఎండిపోతున్న పరిస్థితుల్లో నీటితీరువా పన్ను వసూళ్లకు అన్నదాతలపై ఒత్తిడి చేయడం సరికాదని ఎపి రైతు సంఘం మండల గౌరవాధ్యక్షులు ఎస్.బ్రహ్మజీ ధ్వజమెత్తారు. సోమవారం స్థానిక పిఎసిఎస్ ఆవరణలో రైతులతో సమావేశంలో మాట్లాడుతూ, ఇప్పటికే వ్యవసాయం గిట్టుబాటు కాక రైతులు వలస బాట పడుతున్న తరుణంలో రెవెన్యూ యంత్రాంగానికి టార్గెట్స్ నిర్దేశించి నీటి పన్నులు కట్టాలని ఒత్తిడి చేయడం దుర్మార్గమన్నారు. గ్రోయన్లు, ఆనకట్టలు శిథిలమై శారదానదీ జలాలు వృథాగా సముద్రం పాలౌతున్నా ఆయకట్టుకు మళ్లించే చర్యలు చేపట్టని ప్రభుత్వం అధికారులు, నీటి తీరువా కోసం ఒత్తిడి చేయడం దుర్మార్గమన్నారు. రైవాడ రిజర్వాయర్ నీరు ఇతర అవసరాలకు తప్ప, రైతులకు ఉపయోగపడకున్నా చర్యలు లేవన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు.కార్యక్రమంలో దాడి భాస్కరరావు, బి శెట్టి సన్యాసినాయుడు, పొలిమేర రాము, వేగి సూరిబాబు, దాడి నాయుడు పాల్గొన్నారు.

ఎన్‌ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి- చోడవరం: మండలంలోని లక్కవరం జిల్లా పరిషత్ హైస్కూల్ 8వ తరగతి విద్యార్థులకు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్‌ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం పద్మజ అధ్యక్షతన ట్రస్ట్ చైర్మన్ గొంప వెంకటరావు, సభ్యులు జూరెడ్డి దివాకర్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొని, విద్యార్థులుకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈసందర్భంగా ట్రస్ట్ సేవలను హెచ్‌ఎం, ఉపాధ్యాయులు కొనియాడారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఈర్లి రవికుమార్, టి.సాయిహేమంత్, ఎంవి. స్వామి మాస్టార్ పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేస్తున్న హెచ్‌ఎం

మహిళల రక్షణకు డయల్ 112

ప్రజాశక్తి -అచ్యుతాపురం : మహిళల రక్షణకు అత్యవసర పరిస్థితులలో 112 నెంబర్‌కు ఫోన్ చేయాలని అనకాపల్లి మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్‌పి ఇ.శ్రీనివాసులు సూచించారు. బ్రాండిక్స్ ఇంటిమేట్ ఇండియాలో మహిళల భద్రత అంశాలపై అవగాహన సదస్సులో మాట్లాడుతూ, నేటి సమాజంలో మహిళలు ఉద్యోగ ఉపాధి అవకాశాలకు ప్రతిఒక్కరూ స్వయంగా జీవనం సాగించాలని ఆలోచనతో ఉన్నారని, కొన్ని సందర్భాలలో అవాంఛనీయ సంఘటనలు ఎదుర్కొంటున్నారన్నారు. మహిళలకు రక్షణ తమ మొబైల్‌లో శక్తి యాప్ ద్వారా పోలీసు సహాయ సహకారాలు పొందవచ్చున్నారు. లేదా 112 ఫోన్ నెంబర్‌కు తెలియజేస్తే తక్షణ రక్షణ అందుతుందన్నారు. మహిళలకు సహకరించడానికి వన్ స్టాప్ సెంటర్స్ ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో మహిళా పోలీస్‌స్టేషన్ ఎస్ఐ పి.రాములమ్మ, స్థానిక సిఐ నమ్మి గణేష్ , ఫ్యాక్టరీ హెడ్ టి రాజేష్ , హెచ్‌ఆర్ ఎం.హేమంత్ , కౌన్సిలింగ్ అండ్ మెంటల్ వెల్‌బీయింగ్ మేనేజర్ శ్యామల, వెల్‌నెస్ హెడ్ డాక్టర్ టి. వసుధ ఇతర హెచ్‌ఆర్, వెల్‌నెస్ టీం సభ్యులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

ప్రజాశక్తి -పాయకరావుపేట : సురక్షిత ప్రయాణానికి రహదారి భద్రత, నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని స్థానిక సిఐ అప్పన్న అన్నారు. సోమవారం శ్రీ ప్రకాష్ విద్యాలయంలో విద్యార్థులకు, డ్రైవర్లకు అవగాహన సదస్సులో మాట్లాడుతూ, బైక్లపై హెల్మెట్ధారణ, పరిమిత వేగంతో ప్రయాణం, ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ ప్రయాణం చేస్తే సురక్షితంగా గమ్యం చేరుకోవచ్చన్నారు. కార్యక్రమం లో విద్యార్థులు, డ్రైవర్స్, కానిస్టేబుల్స్ దేవమ్మ, రెడ్డి పాల్గొన్నారు

రేషన్ డిపో ప్రారంభం

ప్రజాశక్తి-సబ్బవరం.: మండలంలోని అంతకపల్లి పంచాయతీ శివారు ఒమ్మివానిపాలెం గ్రామంలో నూతనంగాన రేషన్ సబ్ డిపోను లక్ష్మీ ఎంటర్ప్రైజెస్ అధినేత చొక్కాకుల వెంకటరావు ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సబ్బవరపు నారాయణమూర్తి,ఎంపిటిసి చొక్కాకుల గోవింద్, కర్రి కనకరాజు , రొంగలి దేముడు బాబు, మిడతడ మహాలక్ష్మి నాయుడు, పల్లా రమణ, సబ్బవరపు రమణ, నరసింహమూర్తి, సబ్బవరపు గాంధీ, సబ్బవరపు నాయుడు, బోకం శ్రీను, ఒమ్మి కోటిబాబు, కె.మోహన్ పాల్గొన్నారు.

న్యాయం చేయాలని వినతి

ప్రజాశక్తి -కోటవురట్ల : మాజీ సైనికోద్యోగికి ప్రభుత్వం ఇచ్చిన భూమిని వేరే వ్యక్తులు కాజేశారని ఆరోపిస్తూ అతని మహిళా వారసులు సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదికలో తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. తంగేడు గ్రామానికి చెందిన సర్వే నెంబరు 34లో విస్తీర్ణం1.60 ల్యాండ్ సీలింగ్ భూమిని మాజీ సైనిక ఉద్యోగి కంట్రీగుల గౌరవారికి ప్రభుత్వం కేటాయించగా, అది ఇతరు అన్యాక్రాంతం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు ఫిర్యాదుపై స్పందించిన తహశీల్దార్ తిరుమలబాబు, ఇరువర్గాలను రప్పించి విచారించారు. మాజీ సైనికోద్యోగికి కేటాయించిన భూమిని కొనడం, అమ్మడం నేరమని, దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. విఆర్ఓ రమేష్ ఉన్నారు.

ప్రభుత్వ భూమి ఆక్రమణపై ఫిర్యాదు

ప్రజాశక్తి -బుచ్చెయ్యపేట : మండలంలోని పెద్దమదిన గ్రామ రెవిన్యూ సర్వేనెంబర్ 81లో ప్రభుత్వ భూమిని కొంతమంది ప్రైవేటు వ్యక్తులు, రియల్టర్లు ఆక్రమిస్తున్నారని పెద్దమదిన గ్రామానికి చెందిన కొల్లిమల్ల అచ్చం నాయుడు, చొప్ప బాబురావు, జోగా కొండబాబు, కొల్లి మల్ల వెంకటరావు ,సామాజిక కార్యకర్త వి.ఎ.నాయుడు సోమవారం అనకాపల్లి జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కొల్లిమల్ల అచ్చంనాయుడు మాట్లాడుతూ పెద్దమదినలో 158 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంటే, సరుగుడు తోటలు వేసి ఆక్రమించారన్నారు.రూ.కోట్ల విలువైన ప్రభుత్వ భూమి పరిరక్షణకు అవసరమైతే పోరాటం చేస్తామని స్థానిక యువత అంటున్నారు.

జల్జీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి- కె.కోటపాడు : జల జీవన్ మిషన్ నిధులతో ఇంటింటికీ కుళాయిల ఏర్పాటుతో తాగునీటి సమస్య పరిష్కరిస్తున్నట్లు సర్పంచ్ దాడి ఎరుకు నాయుడు అన్నారు. సోమవారం మండలంలోని చౌడువాడ శివారు బంటువారి కల్లాల వద్ద జల జీవన్ మిషన్ బోరు బావి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చౌడువాడ పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాలకు ఇంటింటా కుళాయిలు అందజేస్తామన్నారు. నాయకులు దాట్ల శ్రీను రాజు, కుంచా అంజిబాబు. నారాయణమూర్తి, అర్జునరావు, మద్దాల నాగరాజు పాల్గొన్నారు.

రైతులకు యూరియా పంపిణీ

ప్రజాశక్తి- బుచ్చెయ్యపేట : మండలంలోని దిబ్బిడి రైతుసేవా కేంద్రంలో సోమవారం రైతులకు యూరియా పంపిణీ చేశారు చిన్నప్పన్నపాలెం దిబ్బిడి గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో సర్పంచ్ పెదిరెడ్ల మాణిక్యం, మాజీ ఎంపిటిసి గోన్నాబత్తుల శ్రీనివాసరావు, ముమ్మన నాగరాజు, సేనాపతి మణికంఠ, విఆర్ఓ సత్తిబాబు, పంచాయతీ కార్యదర్శి వెంకటస్వామి, అగ్రికల్చరల్ అసిస్టెంట్ హేమంత్ పాల్గొన్నారు.

రాయితీపై పశుదాణా

ప్రజాశక్తి - కశింకోట మండలంలో కన్నురుపాలెం గ్రామీణ పశు వైద్య కేంద్రం వద్ద సబ్సిడీపై పాడిరైతులకు పశు దాణాను వైద్యాధికారి డాక్టర్ ఎ.దయానా ఆధ్వర్యంలో కూటమి నేతలు పంపిణీ చేశారు. పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ దయానా, కూటమి నేతలు కోరారు.

విద్యుత్ భారాలు, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా

నేడు 'ప్రజా వేదిక' ధర్నాలు

- జయప్రదానికి సిపిఎం జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు పిలుపు

ప్రజాశక్తి-అనకాపల్లి : విద్యుత్ ఛార్జీలు పెంచడం లేదంటూనే ట్రూఅప్ పేరుతో ప్రజలపై మరో రూ.12,771 కోట్లు భారాన్ని మోపడం దుర్మార్గమని సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ తీవ్రంగా వ్యతిరేకించి. తక్షణం స్మార్ట్మీటర్లను ఉపసంహరించుకోవాలని కోరుతూ ప్రజావేదిక ఆధ్వర్యాన విద్యుత్ సబ్స్టేషన్ల వద్ద ధర్నాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు పేరిట ప్రకటన విడుదల చేశారు.

2019-20 నుండి 2023-24 సంవత్సరాలకు సంబంధించి విద్యుత్ రిటైల్ వ్యాపార లోటు పేరుతో రూ.12,771 కోట్లు ట్రూఅప్ భారం వేయడానికి విద్యుత్ పంపిణీ సంస్థలు విద్యుత్ నియంత్రణా మండలికి ప్రతిపాదనలు పంపి బహిరంగ ప్రకటన చేశాయని, . రాష్ట్ర ప్రభుత్వానికి తెలియకుండా ఇది జరగదన్నారు.. ప్రభుత్వం వెంటనే స్పందించి, ఛార్జీల పెంపుదలను నిలుపుదల చేయాలని కోరారు. .2014-19 కాలానికి సంబంధించి 36 నెలల రూ.3 వేలకోట్లు ట్రూ అప్ చార్జీలు వసూలు చేశారని, కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత 2022-23, 2023-24 సంవత్సరాల కాలానికి రూ.15,485 కోట్లు సర్దుబాటు చార్జీల భారం మోపారన్నారు.. ఇదికాక 2024-25 సంవత్సరానికి ప్రతినెలా యూనిటుకు 40 పై. చొప్పున ఒక్క సంవత్సరంలోనే రూ. 2787 కోట్లు వసూలు చేశారన్నారు. స్మార్ట్ మీటర్ల వలన అదనపు భారాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. .గత ప్రభుత్వం మాదిరిగా విద్యుత్ భారాలు వేయబోమని, తగ్గిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి పార్టీలు, ఇపుడు మోయలేని భారాలు మోపడం దుర్మార్గం, మోసపూరితమన్నారు. ఇటీవల రూ.449 కోట్లు ట్రూ డౌన్ ద్వారా చార్జీలు తగ్గిస్తామని ప్రచారం చేస్తున్నారు. ఈ తరుణంలో మరో రూ.12,771 కోట్లు భారం మోపుతూ పంపిణీ సంస్థలు, విద్యుత్ నియంత్రణ మండలికి ప్రతిపాదనలు పంపగా వాటిపై అభిప్రాయాలు తెలపాలని జూలై 30న మండలినోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. నిర్ణయించిన విద్యుత్ ఛార్జీలు చెల్లించిన సంవత్సరం, 5 సంవత్సరాల తరువాత ఆదాయ, వ్యయాల మధ్య లోటు పేరుతో ట్రూ అప్ చార్జీలు వసూలు చేసే విధానమే అక్రమమన్నారు. ఈ విధానాన్ని అడ్డం పెట్టుకుని ప్రభుత్వం, పంపిణీ సంస్థలు కార్పొరేట్ కంపెనీలతో అక్రమ ఒప్పందాలు, అవినీతి చర్యలతో అడ్డగోలుగా వ్యయం పెంచి ఆ భారాన్ని వినియోగ దారులపై వేయడం గర్హనీయమన్నారు. .విద్యుత్ ఛార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా, ట్రూఅప్, ఇంధన సర్దుబాటు ఛార్జీల విధానం రద్దుచేయాలని, స్మార్ట్ మీటర్లు వద్దని ఈనెల 5న ప్రజావేదిక ఆధ్వర్యంలో విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

పిఎసిఎస్ పాలకమండళ్ల ప్రమాణస్వీకారం

నూతన పాలకమండలిని అభినందిస్తున్న ఎమ్మెల్యే బండారు.

ప్రజాశక్తి- కె.కోటపాడు : పిఎసిఎస్లను లాభాల బాటలో నడిపించి, రైతులకు మెరుగైన సేవలు అందించాలని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు .సోమవారం ఎస్.అర్.ఫంక్షన్ హాల్లో కె.కోటపాడు పిఎసిఎస్ త్రిసభ్య కమిటీ ఛైర్ పర్సన్గా చీపురుపల్లి రామారావు, డైరెక్టర్లుగా రుద్ర ఈశ్వరరావు, దొగ్గ వెంకటరావు ప్రమాణస్వీకారం చేశారు. ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ.. కార్యకర్తల అభీష్టం మేరకే రామారావు చైర్మన్గా నియమితులయ్యారని, వచ్చే ఆరునెలల్లో జరిగే ఎన్నికల నాటికి సొసైటీని ప్రజోపయోగంగా నిర్వహించి, మంచిపేరు తేవాలన్నారు. అనంతరం డిఆర్డిఏ ఫాం బజారును ఎమ్మెల్యే ప్రారంభించారు. డి అగ్రహారం గ్రామానికి చెందిన గణేష్ గ్రూప్ సభ్యురాలు వేచలపు సత్యవతికి ఈ వెహికల్ ను అందించారు రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ మహేష్ డిఆర్డిఏ ప్రాజెక్టు మేనేజర్ సత్యనారాయణ, డిపిఎం లచ్చన్న, ఎంపిడిఒ.సాంబశివరావు, టిడిపి నేతలు కశిరెడ్డి అప్పలనాయుడు, సబ్బవరపు రామునాయుడు, సర్పంచ్ ఎర్రంశెట్టి భవాని పాల్గొన్నారు.

ఎస్ రాయవరం : మండలంలోని పెనుగొల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకమండలి సోమవారం బాధ్యతలు స్వీకరించింది. రెడ్డి పవన్కుమార్ తెలిపారు. పిఎసిఎస్ పాలకమండలి అధ్యక్షునిగా తాను, డైరెక్టర్లుగా చల్లపల్లి తాతబ్బాయి, దోసపాత్రుని నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేశారు. కూటమి ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా పనిచేసి, రైతులకు మేలు చేకూరుస్తామన్నారు. కొత్త పాలకమండలికి పలువురు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పల్లెల బుజ్జి, తులసి పాల్గొన్నారు.

కానిస్టేబుళ్ల ఉద్యోగాలపై హర్షం

ప్రజాశక్తి -చోడవరం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి చెందిన ఆరుగురు విద్యార్థులు ఇటీవల ప్రకటించిన కానిస్టేబుల్ ఉద్యోగాల్లో అర్హత సాధించడంపై హర్షం వ్యక్తమౌతోంది. సోమవారం కాలేజీలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఐవివి సత్యవతి, ఐక్యూఎసి సమన్వయకర్త డాక్టర్ నారాయణమూర్తి ఆధ్వర్యంలో అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. చోడవరం డిగ్రీ కాలేజీ విద్యార్థులు నేమాల చంద్రశేఖర్, రవిచంద్ర, పెద్దాడ రాముడు, శ్యామలరావు, విరోటి శశిధర్, అప్పలకొండ కానిస్టేబుల్ ఉద్యోగాలకు అర్హత సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. కార్యక్రమంలో వి.రత్నభారతి , డాక్టర్ సంధ్యశ్రీ, సీనియర్ అధ్యాపకులు సిహెచ్ సుధీర్ , అప్పలనాయుడు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ది మాల్యాది, బీ. పిచ్చమ్మ, డాక్టర్ లక్ష్మీ మంగమ్మ, డాక్టర్ జ్యోతి, డాక్టర్ సూర్యవతి, డాక్టర్ సంధ్యశ్రీ డాక్టర్ కృష్ణారావు, డాక్టర్ రాధాకృష్ణ, డాక్టర్ మల్లిబాబు, డాక్టర్ వాసురాజు, సరస పాల్గొన్నారు.

కానిస్టేబుల్ గా ఎంపికైన విద్యార్థులతో కాలేజీ సిబ్బంది

హీరో మోటార్ బైక్ షోరూం ప్రారంభం

ప్రజాశక్తి-సబ్బవరం : మండల కేంద్రంలో హీరో మోటార్ బైక్స్ షోరూంను స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సోదరులు పంచకర్ల వెంకటేశ్వరరావు సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి బోకం సూర్యకుమారి రాము నాయుడు, లక్ష్మీ ఎంటర్ ప్రైజస్ అధినేత చొక్కాకుల వెంకటరావు, బోకం శ్రీనివాసరావు, జనసేన మండల అధ్యక్షులు కర్రి కనకరాజు, సబ్బవరం సర్పంచ్ దెడ్డం ప్రసాదరావు, సబ్బవరం-2 ఎంపిటిసి బైలపూడి దేముడుబాబు, బోకం స్వామి నాయుడు, సింగంపల్లి శ్రీనివాసరావు, జెట్టి ప్రసాద్, పల్లా రమణ, మేడపాటి రాము, పల్లి మంగరాజు, కనుగుద్ది కనకరాజు, వాకాడ తేజ, కరణం పండు, సంతోష్, రమేష్ పాల్గొన్నారు

నిర్వాసితులంటే అంత చిన్నచూపా!

కృష్ణంపాలెం నిర్వాసితుల నిరసన, వినతి

తహశీల్దార్కు వినతిపత్రం ఇస్తున్న నిర్వాసితులు

ప్రజాశక్తి -రాంబిల్లి : మండలంలోని కృష్ణంపాలెం సెజ్ నిర్వాసితులకు ఇళ్ల కేటాయింపులో అధికారులు వ్యవహరిస్తున్న వైఖరి దుర్మార్గమని సిపిఎం మండల కార్యదర్శి జి దేముడునాయుడు మండిపడ్డారు.ఒకే గ్రామానికి చెందిన నిర్వాసితులకు ముందు అనుకున్న విధంగా ఒకేచోట కాకుండా చెట్టుకొకరికి, పుట్టకొకరికి ఇళ్ల స్థలాల ఇవ్వాలనుకోవడం సరికాదన్నారు.సోమవారం స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్కు వినతిపత్రం అందజేశారు. 2006లో కృష్ణంపాలెం గ్రామానికి చెందిన వందలాది ఎకరాలను సెజ్ కోసం సేకరించిన ప్రభుత్వం, నేటికీ పరిహారం, ప్యాకేజీలు ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. ఎకరాకు రూ.5.50లక్షల పరిహారం, పంచదార్ల రెవెన్యూ పరిధిలో 32.49ఎకరాల్లో ఇళ్లస్థలాలిస్తామని ఒప్పందం చేసుకుని, ఇపుడు దిబ్బపాలెం నిర్వాసిత కాలనీలో మిగిలిన స్థలాల్లో వేర్వేరుచోట కృష్ణంపాలెం బాధితులకు ఇళ్ల స్థలాలను కేటాయించి విడదీయాలనుకోవడం భావ్యం కాదన్నారు ఇప్పటికే భూములను కోల్పోయి, పరిహారం, ప్యాకేజీ, ఉపాధి ఉద్యోగాలు అందక ఆవేదనతో ఉన్న నిర్వాసితులకు ఇపుడు కనీసం ఒక్కచోటైనా ఇళ్లస్థలాలను ఇవ్వకుండా చేయడం సరికాదన్నారు.

గతంలో గుర్తించిన చోటే పంచదార్లలో ఇళ్లస్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి రూ.15లక్షల ఆర్థికసాయం, ఉద్యోగం కల్పించేవరకు అర్హులైన నిర్వాసితులకు ప్రతినెలా రూ.26వేలు జీవనభృతి, 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం, ప్యాకేజీ, ఇతర సౌకర్యాలను కల్పించి, నిర్వాసితులకున న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఆర్ శంకరరావు, ఎల్ నర్సింగరావు, ఆర్ఎ నాయుడు, ఆర్ శివ, ఆర్ అనిల్, సత్తిబాబు, సిపిఎం నాయకులు ధోని కాసియా పాల్గొన్నారు.

ప్రహరీ లేక రక్షణ కరువు

ప్రజాశక్తి-దేవరాపల్లి: రైవాడ రిజర్వాయర్కు కొద్దిదూరంలో ఉన్న రైవాడ మోడల్ ప్రైమరీ ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో భద్రత లేకుండా పోయిందని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆవేదన చెందుతున్నారు. పాఠశాలలోని 62 మంది విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని స్కూల్ ఉపాధ్యాయులు తమ వ్యక్తిగత సాయంతో కర్రలు నాటించి, గ్రీన్మెట్తో తాత్కాలిక రక్షణ గోడ నిర్మించారు. అధికారులు స్పందించి, శాశ్వత ప్రహరీ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

సునీతకు వైసిపి సంఘీభావం

ప్రజాశక్తి -అచ్యుతాపురం : తిమ్మరాజుపేటలో అంగన్వాడీ కార్యకర్త నియామకంలో తనకు అన్యాయం జరిగిందని రిలే నిరాహార దీక్ష చేస్తున్న మంత్రి సునీతకు వైసిపి ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ సంఘీభావం తెలిపారు. సోమవారం మండలంలోని జగన్నపేట, ఖాజీపాలెం పెదపాడు తిమ్మరాజుపేట గ్రామాలలో పర్యటించారు. తిమ్మరాజుపేటలో అంబేద్కర్ విగ్రహం ఆవరణలో దీక్ష కొనసాగిస్తున్న మంత్రి సునీతను పరామర్శించారు. బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా అప్పలరాజు

ప్రజాశక్తి - పాయకరావుపేట : జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా మండలంలోని కొర్లయ్యపేట గ్రామానికి చెందిన మోసా అప్పలరాజు మరోసారియెన్నికయ్యారు. ఈ మేరకు సంఘం కేంద్ర ప్రధాన కార్యదర్శి అనంత నగేష్ బాబు నుంచి నియామక పత్రాన్ని స్వీకరించారు. రెండేళ్లపాటు అప్పలరాజు ఈ పదవిలో కొనసాగుతారు.తనకు బాధ్యతను అప్పగించిన కేంద్ర ప్రధాన కార్యదర్శి అనంత నగేష్ బాబు, ఛైర్మన్ జి నందకుమార్, వర్కింగ్ ఛైర్మన్ ఎస్ ప్రభాకరన్ తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అప్పలరాజును పలువురు అభినందించారు.

ఆర్‌ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి

కారిడార్ బాధిత మహిళల ఆందోళన

ఆందోళన చేస్తున్న మహిళలు, సిపిఎం నేతలు, నిర్వాసితులు

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలో వైజాగ్ - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ కోసం ఏపిఐఐసి సేకరించిన భూములలో నివాస గృహాలు కోల్పోయిన కుటుంబాల్లో వివాహమైన ఆడపిల్లలు తమకు ఆర్ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలని ఆందోళన బాట పట్టారు. మండలంలో అమలాపురం పంచాయతీ మూలపర్ర, పాటిమీద, తమ్ముల పేట గ్రామాల్లో నివాస గృహాలు కోల్పోయిన కుటుంబాల్లో వివాహమైన ఆడపిల్లలందరూ సోమవారం తహసిల్దార్ కార్యాలయానికి చేరుకుని ఆర్ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్ మహిళలకు సంఘీభావం తెలిపి, ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ, పురుషులతో సమానంగా స్త్రీలు అంటున్నారని తమకు ఎందుకు ప్యాకేజీ వర్తింప చేయలేదని ప్రశ్నించారు. మొదటి ప్రకటించిన అర్హులు జాబితాలో తమ పేర్లు పొందుపరిచారని, రెండవ జాబితాలో తమ పేర్లు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పేర్లను ఎందుకు తొలగించారో అధికారులు సమాధానం చెప్పాలన్నారు. భూసేకరణ చేపట్టే ముందు అధికారులు గ్రామ సభలు నిర్వహించి, వివాహమైన ఆడపిల్లలు కూడా ప్యాకేజీ ఇస్తామని హామీ ఇచ్చారని, ఇప్పుడు మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ఆర్ ప్యాకేజీ 25 లక్షలు,5 సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు మాట్లాడుతూ, అవార్డు ప్రకటించిన 6 నెలలోపుగా నిర్వాసితులకు పునరావాసం, పునర్నిర్మాణం చేపట్టవలసి ఉందని,9 సంవత్సరాలు అవుతున్నా నిర్వాసితులకు నేటికి ప్యాకేజీ, పునరావాసం, పునర్నిర్మాణం జరపకపో వడంతో అర్హత పొందిన ఆడ పిల్లలు వివాహం అవ్వడంతో ప్యాకేజీ పొందలేక పోతున్నారన్నారు. తహసిల్దార్ నరసింహమూర్తి కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం.రాజేష్, బాధిత మహిళలు చంటమ్మ, తమ్ముల భవాని, తమ్ముల శిరీష, ఉప్పులూరి మానస, ఉప్పులూరి నాగదుర్గ, రావి హైమ, మణి రాజు, అశ్విని దుర్గ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఆర్ ప్యాకేజీ అర్హుల జాబితా మొదటి లిస్టులో పేర్లను ఎందుకు తొలగించారు

-అక్కాచెల్లెళ్ల ఆవేదన

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలో అమలాపురం పంచాయతీ మూలపర్ర గ్రామానికి చెందిన అశ్విని దుర్గ, మణి రాజు ఆవేదన వ్యక్తం చేశారు. వైజాగ్ - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ కోసం ఏపీఐఐసీ సేకరించిన భూములలో తమ తల్లిదండ్రులు నివాసం కోల్పోయారని, ఆర్ఆర్ ప్యాకేజీ అర్హుల జాబితాలో మొదటి లిస్టులో తమ పేర్లు ఉన్నాయని, రెండవ లిస్టులో తమ పేర్లు తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. వివాహమైన ఆడపిల్లలకు కూడా ఆర్ఆర్ ప్యాకేజీ వర్తింప చేస్తామని ఆనాడు అధికారులు గ్రామ సభలు నిర్వహించి హామీ ఇచ్చారని, తీరా చూస్తే ఇప్పుడు జాబితాలో తమ పేర్లు లేవని ఇది చాలా దారుణమని ఆవేదన వెలబుచ్చారు. అధికారులు ఆనాడు ఏదైతే హామీ ఇచ్చారో అమలు చేయాలని డిమాండ్ చేశారు. మొదటి లిస్టులో ఉన్న పేర్లను ఎందుకు తొలగించాలని ప్రశ్నించారు. ప్రభుత్వం,అధికారులు స్పందించి తమకు ప్యాకేజీ వర్తింపజేయాలని, ఐదేసి సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని కోరారు.

21న రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి- రావికమతం:మండలంలో దొండపూడి గ్రామంలో దుర్గాలమ్మ అమ్మవారి పండగ సందర్భంగా ఈనెల 21న రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు సోమవారం దేవాలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులను ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ప్రథమ బహుమతి రూ.30,000, ద్వితీయ బహుమతి రూ.20,000 తృతీయ బహుమతి పదివేలను, నాలుగవ బహుమతి 5000లను అందజేస్తామన్నారు.నాకౌట్ కం లీగ్ పద్ధతిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంట్రీ ఫీజు వంద రూపాయలు చెల్లించాలని, ఆసక్తిగల యువతీ యువకులు ఫోన్:9966 868607 నెంబర్లో సంప్రదించగలరని తెలిపారు.

పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

వైద్య శిబిరం ఏర్పాటు

ప్రజాశక్తి-గొలుగొండ:గొలుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్యామ్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని అమ్మపేట గ్రామంలో సోమవారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. అనంతరం వ్యాధులు సక్రమించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కంటి అద్దాలు ఇస్తున్న విజయ్

కళ్లద్దాల పంపిణీ

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: గత నెల స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ నేతృత్వంలో గో హాస్పిటల్స్ (హైదరాబాద్) నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌లో భాగంగా కంటి పరీక్షలు చేయించుకున్న లబ్ధిదారులకు ఉచితంగా కళ్లజోడులు సోమవారం మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల రాజేష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. విశాఖపట్నం శంకర్ ఐ హాస్పిటల్, గో హాస్పిటల్స్ సంయుక్తంగా నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో సుమారు 500 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, అందులో 21 మందికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు (ఆపరేషన్లు) కూడా నిర్వహించారు. 150 మందికి కళ్లజోడులను ఉచితంగా అందించారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జోగులు

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ప్రజాశక్తి -నక్కపల్లి:కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే, పాయకరావుపేట నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త కంబాల జోగులు పిలుపునిచ్చారు. నక్కపల్లిలో టి సుబ్బిరామిరెడ్డి - హెటిరో కళ్యాణ మండపంలో సోమవారం వైసిపి నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కంబాల జోగులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం గురించి కూడా ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రత్నం, కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, నాయకులు వెలగా ఈశ్వరరావు, లోడగల చంద్రరావు, అయినంపూడి మణి రాజు,సూరకాసుల గోవింద్, తళ్ల భార్గవ్, గంటా తిరుపతిరావు పాల్గొన్నారు.

బుడ్డిబందలో గ్రామసభ

ప్రజాశక్తి- రావికమతం:ఇంటి స్థలాల సర్వేను ప్రతి కుటుంబ యజమాని బాధ్యతగా దగ్గరుండి చేయించుకోవాలని కవగుంట సర్పంచ్ దాసరి సూర్యకుమారి తెలిపారు. మండలంలో కవగుంట గ్రామపంచాయతీ శివారు బుడ్డిబంద గ్రామంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో ప్రతి ఇంటికి పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్, సర్వేయర్లు వచ్చి ఇంటి పొడవు, వెడల్పుల కొలతలు తీసుకొని దాని ప్రకారం ఇళ్లకు పట్టాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇదివరకు ఇళ్లకు సంబంధించి ఎటువంటి పట్టాలు, ఆధారాలు లేవని, ఇంటి పన్ను మాత్రమే ఆధారంగా ఉండేదన్నారు. నేడు ఇంటి పన్నుతోపాటు, ఇంటి హక్కు పత్రాన్ని ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుళ్ళ వరహాల దొర, పంచాయతీ కార్యదర్శి రాజబాబు, అగ్రికల్చర్ అసిస్టెంట్ కామేశ్వరరావు, ఏఎన్ఎం ప్రభ, వెల్ఫేర్ అసిస్టెంట్ వరహాల బాబు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివ, తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభకు హాజరైన నేతలు, గ్రామస్తులు

బాధ్యతలు స్వీకరిస్తున్న బుజ్జి

పిఎసిఎస్ అధ్యక్షునిగా బుజ్జి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-నక్కపల్లి:నక్కపల్లి పిఏసిఎస్ అధ్యక్షులుగా కొప్పిశెట్టి బుజ్జి, డైరెక్టర్లుగా కోసూరి శ్రీనివాసరావు, కొండబాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, నియోజకవర్గ ఇన్చార్జ్ కొప్పిశెట్టి వెంకటేష్, పార్టీ మండల శాఖ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, అబద్ధం, పద్దు, జనసేన నేత తోట నగేష్, జిల్లా పరిషత్ కోఆప్షన్ మాజీ సభ్యులు కొప్పిశెట్టి కొండబాబు, నియోజకవర్గంలో ముఖ్య నాయకులు హాజరై బాధ్యతలు చేపట్టిన కొప్పిశెట్టి బుజ్జి, డైరెక్టర్లకు పుష్పగుచ్ఛాలు అందజేసి, పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి మాట్లాడుతూ తనకు పదవి కేటాయించి నందుకు హోం మంత్రి వంగలపూడి అనితకు కృతజ్ఞతలు తెలియజేశారు. రైతులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కురుందాసు నూకరాజు, పేకేటి రాజారావు, శ్రీకాంత్, కొప్పిశెట్టి జగదీశ్వరరావు, ప్రగడ వీరబాబు, కొంకిపూడి దొరబాబు, శ్రీనివాస్, వాసు, వరహాలరావు, కె.వి.డి దొర, రమణ, నాగేశ్వరరావు, హరి, చొప్పా శ్రీను,నూకరాజు పాల్గొన్నారు.

సమస్యలపై జర్నలిస్టుల ఆందోళనలు

విశాఖలో ఆందోళన చేపడుతున్న జర్నలిస్టులు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : తమ సమస్యలు పరిష్కరించాలంటూ సోమవారం కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టులు కదం తొక్కారు. ఏపిడబ్ల్యుజెఎఫ్, ఏపి బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్, ఏపి స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ సంయుక్తాధ్వర్యాన ఈ కార్యక్రమం జరిగింది. 14 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. తొలుత కలెక్టరేట్ వరకూ నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ఈ నెల 6న జరిగే మంత్రివర్గ సమావేశంలో జర్నలిస్టుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్లు, పింఛన్లు ఇవ్వాలన్నారు. బీమా సదుపాయం కల్పించాలని కోరారు. ఏపిడబ్ల్యుజెఎఫ్ విశాఖ జిల్లా అధ్యక్షులు పోతుమహంతి నారాయణ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఏసి బస్సుల్లో ప్రయాణించే సదుపాయం కల్పించాలని, ప్రమాద బీమా పథకం అమలు చేయాలని, సమాచార శాఖ అన్ని విధాలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మీడియా కమిషన్, జిల్లా స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని, రైల్వే పాసులు జారీ చేయాలని, అక్రిడిటేషన్ కమిటీల్లో జర్నలిస్టుల సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాస్, నాయకులు ఎ.సాంబశివరావు, పి.ఎస్.ప్రసాద్, బందారు శివప్రసాద్, ఎన్.రామకృష్ణ, వై.రామకృష్ణ, ఈరోతి ఈశ్వరరావు, కింతాడ మదన్, ఎన్.మధుసూదనరావు, త్రినాథ్, నాయుడు, వివిఎస్.జగన్మోహన్ పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్: జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ నర్సీపట్నం ప్రెస్ క్లబ్ ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీవోకు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.ఖాదర్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయింపు చేయాలని, నెలకు 15000 పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. జర్నలిస్టులు అక్రిడిటేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ప్రసాద్, కార్యదర్శి ఎం రాజు, జిల్లా ఎలక్ట్రాన్ మీడియా ప్రధాన కార్యదర్శి మల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు త్రిమూర్తులు, రమణ, ఏపీడబ్ల్యూజేఎఫ్ నర్సీపట్నం ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ప్రసాద్, కార్యదర్శి రాజు పాల్గొన్నారు.

మంత్రి నాదెండ్లను కలిసిన నేతలు

ప్రజాశక్తి మాడుగుల:పాడేరు పర్యటనకు వెళుతున్న పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పంచకర్ల రమేష్ బాబు ని జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు సోమవారం కలిశారు . ఈ సందర్భంగా మాడుగుల్లో ఉన్న సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కార్యదర్శులు గ్రట్టెడ్డి శివాజీ, దాసరి అచ్యుతరావు, ఉపాధ్యక్షులు కోన శ్రీను, జిల్లా సంయుక్త కార్యదర్శి రొబ్బ మహేష్, పిఏసిఎస్ అధ్యక్షులు పిల్ల నాయుడు,తలారి రమేష్ జన సైనికులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న నాయకులు, దళితులు

క్వారీ అనుమతులు రద్దు చేయాలి

- మోకాళ్లపై దళిత రైతుల నిరసన

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: మాకవరపాలెం మండలం జి.కోడూరు క్వారీ రద్దు చేయాలని నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద దళిత రైతులు సోమవారం దీక్షా శిబిరం వద్ద మోకాళ్ళపై నిలుచుని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆలిండియా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బహుజన బొట్టా నాగరాజు మాట్లాడుతూ, అధికారులు మైనింగ్ మాఫియాను కాపాడటం కోసమే పనిచేస్తున్నారని విమర్శించారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు 13 రోజుల నుంచి నిరాహార దీక్ష చేస్తున్నా పట్టించుకోక పోవడం చాలా బాధాకరమన్నారు. ఇదే దారిన వస్తున్నారు.. వెళు న్నారని, కనీసం కనీసం కన్నెత్తి కూడా చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత రైతులకు ఐద్వా నాయకురాలు ఎల్ గౌరీ, సూర్య ప్రభ మద్దతు తెలియజేశారు. ఆదివాసి హక్కుల సంఘం నాయకులు జనార్ధన్ మద్దతు తెలుపుతూ, క్వారీ రద్దు చేసే వరకు వదిలేదే లేదన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మట్ల చంటి, సిపిఎం నాయకులు ఈరెల్లి చిరంజీవి, బాధిత రైతుల నాయకులు అప్పారావు, లోవరాజు కళ్యాణం, పెంటయ్య, మారిసు, నాగభూషణం మహిళలు పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ :మాకవరపాలెం మండలం రాచపల్లి సమీపంలో ఉన్న అన్ రాక్ కంపెనీకి భూములు ఇచ్చిన 21 మంది భూ నిర్వాసితులకు సోమవారం చెక్కులు పంపిణీ చేశారు. నిర్వాసితులకు అన్ రాక్ కంపెనీ వారు ఎటువంటి నష్టపరిహారం చెల్లించకపోవడంతో నిర్వాసితులు మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జ్ షియాజ్ ఖాన్ దృష్టికి ఈ సంవత్సరం జనవరి లో ఫిర్యాదు చేయడంతో విచారణ జరిపి సోమవారం చెక్కులు పంపిణీ చేసినట్లు నిర్వాసితులు తెలియజేశారు. 21 మంది నిర్వాసితులకు ఎస్ డి అనిత స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ల్యాండ్ ఏపీ ఐ ఐ సి చేతులమీదుగా సీనియర్ సివిల్ జడ్జి షియాజ్ ఖాన్ ఆధ్వర్యంలో చెక్కులు పంపిణీ చేశారు.

ప్రశంసాపత్రం, మెమోంటోను ఇస్తున్న జిల్లా అధికారులు

స్పెషల్ ఒలింపిక్స్ బోసి బాల్ కోచ్
మహాలక్ష్మి నాయుడుకు ఘన సత్కారం

ప్రజాశక్తి-రావిక మతం: జాతీయ స్థాయి స్పెషల్ ఒలంపిక్ భారత్ బోసి బాల్ గేమ్ ఛాంపియన్ షిప్ క్రీడా పోటీల్లో దివ్యాంగ విద్యార్థులకు ఉత్తమ తర్ఫీదు ఇచ్చి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన మేడివాడ జడ్పీ హైస్కూల్ ప్రత్యేక ఉపాధ్యాయుడు మహాలక్ష్మి నాయుడుకు అనకాపల్లి జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి ఆర్. జయప్రకాష్, జిల్లా సహిత విద్య సమన్వయకర్త కృష్ణనాయుడు, శకుంతల చేతుల మీదుగా ప్రశంసా పత్రంతో పాటు, మెమొంటోను అందజేశారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి నాయుడు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి స్పెషల్ ఒలంపిక్ భారత్ బోసి బాల్ గేమ్ కోచ్ గా వ్యవహరించి మన రాష్ట్రానికి ఒక గోల్డ్ మెడల్ ,రెండు సిల్వర్ మెడల్స్ మూడు బ్రాంజ్ మెడల్స్ సాధించామన్నారు. జిల్లా సహిత విద్య సమన్వయకర్త బి.ఆర్.వి.ఆర్ కృష్ణ నాయుడు మాట్లాడుతూ, రాష్ట్రం నుండిదివ్యాంగ విద్యార్థులు పాల్గొని ఆరు పతకాలు సాధించారన్నారు.

పని చేయని ఫోన్లు మాకొద్దు

-సెల్‌ఫోన్లు, సిమ్ కార్డులను సిడిపిఒలకు అందజేసిన అంగన్‌వాడీలు

అనకాపల్లిలో ఫోన్లు చూపుతున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి- నక్కపల్లి:నక్కపల్లి ఐసిడిఎస్ కార్యాల యానికి సోమవారం అంగన్వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్లు, సిమ్ లను తిరిగి అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎం దుర్గారాణి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్లు, సిమ్ లు ఇప్పటికే 5 సంవత్సరాలు అయ్యిందని, 2 జి నెట్వర్క్ కలిగిన ఫోన్లు ఆన్లైన్ పనులకు సహకరించలేదని, దీంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ఫోన్‌లతో యాప్‌లు సక్రమంగా పని చేయక అంగన్వాడీలు మానసిక ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు.సమ్మె కాలంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శుల చిన్నమలు, లక్ష్మీ రాజ్యం, యూనియన్ నాయకులు సుబ్బలక్ష్మి, పైడితల్లి, రమణమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

రావికమతం: ఎఫ్ఆర్ఎస్ ద్వారా అంగన్వాడీ సరుకులు అందజేయాలన్న నిబంధనను విరమించు కోవాలని ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి ఎస్. కృష్ణవేణి తెలిపారు. రావికమంతం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సోమవారం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ప్రధాన కార్యదర్శి సత్యవేణి, అంగన్వాడీలు మాట్లాడుతూ, ఈనెల ఐదు నుంచి ఆన్లైన్ వర్కులు చేయలేమన్నారు. ఈ కార్యక్రమంలో వి.భాగ్యలక్ష్మి, పి లక్ష్మి పాల్గొన్నారు.

నక్కపల్లిలో...

భీమునిపట్నం : కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పనిభారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీలు సోమవారం స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ ధర్నాకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ఎస్ఎన్.మూర్తి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్.అప్పలనాయుడు, పి.సూర్యనారాయణ, నీలాతి రాము, ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ప్రాజెక్ట్ నాయకులు శ్రీదేవి, నరసయ్యమ్మ, సుగుణ, సీత తదితరులు పాల్గొన్నారు.

సీతమ్మధార : అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్తి స్థాయిలో నో ఫోన్ నో వర్క్ విధానాన్ని పాటిస్తామని చెబుతూ అంగన్‌వాడీలు సోమవారం మర్రిపాలెంలోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. పనిచేయని ఫోన్లను అప్పగించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా (సిఐటియు) అధ్యక్షులు కె.వెంకటలక్ష్మి మాట్లాడుతూ, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి పోషణ ట్రాకర్ యాప్, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి బాల సంజీవిని యాప్‌లతో పనిభారం పెరగడంతో పాటుగా అదనంగా ఆరోగ్య శాఖకు చెందిన ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన పథకం ద్వారా ఎఎన్ఎం, ఆశ వర్కర్లు, చేయాల్సిన గర్భిణులు, బాలింతల నమోదు ప్రక్రియ సైతం తమకే అప్పగించడంతో ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కిశోర్ వికాస్, మిషన్ వాత్సల్య, సఖి గ్రూప్‌లుగా ఏర్పాటు చేసి అందులో స్థానిక నాయకులను, సచివాలయ సిబ్బందిని సమన్వయం చేసి ప్రతి మొదటి, మూడవ శుక్రవారం సమావేశం నిర్వహించాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నారని వాపోయారు. అనంతరం అర్బన్ సిడిపిఒ నీలిమకు తమ సెల్ ఫోన్‌లను అప్పగించే ప్రయతం చేశారు. దీనిపై సిడిపిఒ స్పందిస్తూ సెల్ ఫోన్లను స్వాధీనం చేయడం వల్ల డాటా పోయే ప్రమాదముందని, త్వరలో 5జి నెట్ వర్క్‌తో కూడిన సెల్ ఫోన్లను అందజేస్తామని అంగన్‌వాడీలకు సర్ది చెప్పారు. దీంతో సిడిపిఒకు వినతి పత్రం అందజేసి వెనుదిరిగారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు మణి, నాయకులు ఎం.వెంకటలక్ష్మి, పి.శ్యామలాదేవి, పి.కృపారాణి, ఎ.నూకరత్నం, అన్నపూర్ణ, దేవి, సుబ్బలక్ష్మి, సుజాత, పాప, వేణి పాల్గొన్నారు.

భీమిలిలో...

అనకాపల్లి : ఐదేళ్ల క్రితం ఇచ్చిన సెల్‌ఫోన్లు, సక్రమంగా పనిచేయని నెట్‌వర్క్‌తో ఆన్‌లైన్ సేవలు, యాప్స్‌లో వివరాల నమోదుకు అంగన్వాడీలు ఇబ్బందులు పడుతున్నారనిఅంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నాగశేషు అన్నారు. సిఐటియు, ఇతర సంఘాల పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా స్థానిక ప్రాజెక్టు కార్యాలయం వద్ద నిరసన చేపట్టి, సిడిపిఒకు 250మంది అంగన్వాడీలు ఫోన్లు, సిమ్‌లు వాపసు చేశారు. ఈ సందర్భంగా నాగశేషు మాట్లాడుతూ, పనిచేయని సెల్‌ఫోన్లు మార్చాలని పదేపదే కోరుతున్నా పట్టించుకోవడంలేదన్నారు. 5జీ నెట్‌వర్స్‌తో ట్యాబ్‌లు మంజూరు చేయాలని కోరారు. పిఎం మాతృత్వ వందన యోజన సర్వే నుంచి మినహాయించాలని కోరారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు కష్ణవేణి ,బుజ్జి, గౌరవ అధ్యక్షురాలు కాసులమ్మ, తనూజ, గంగా వేణి,గంగా భవాని, ఆదిలక్ష్మి, పుష్ప,, రామలక్ష్మి పాల్గొన్నారు.

ములగాడ - మారుతి సర్కిల్ రోడ్డు
నిర్మాణం చేపట్టండి

సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గు నాయుడు

పిజిఆర్ఎస్‌లో వినతిపత్రం ఇస్తున్న జగ్గునాయుడు, ఇతర నేతలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జివిఎంసి 58వ వార్డులోని ములగాడ నుంచి షీలానగర్ పోర్టు రోడ్డు, మారుతి సర్కిల్ వరకు సిసి రోడ్డు నిర్మించి ఇరువైపులా కాలువలు, ఎల్ఇడి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గు నాయుడు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం మల్కాపురం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో విశాఖ పోర్టు అథారిటీ చైర్మన్‌కు, విశాఖ నగర మేయర్‌కు, జివిఎంసి కమిషనర్‌కు, విశాఖ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములగాడ గ్రామం మారుతీ సర్కిల్ మీదుగా మల్కాపురం, గాజువాక ప్రాంతాలకు సంబంధించిన వేలాది మంది ప్రజలు వివిధ వాహనాల ద్వారా నగరానికి రోజూ రాకపోకలు సాగిస్తున్నారన్నారు. ఆ రోడ్డు పూర్తి అధ్వానంగా మారిందని తెలిపారు. గుంతల్లో నీరు నిలువ ఉండిపోయి వాహనచోదకులకు తీవ్ర ఇబ్బంది కలుగుతోందని తెలిపారు. పలువురు ప్రమాదాలకు గురై ఆసుపత్రుల పాలవుతున్నా రన్నారు. ఈ రహదారిలో వీధిలైట్లు సదుపాయం సరిగా లేక రాత్రి వేళ ప్రయాణం ప్రమాదకరంగా మారిందన్నారు. ఈ ప్రాంతంలో ప్రైవేట్ సంస్థల ద్వారా పోర్టుకు సంబంధించిన ఎగుమతులు, దిగుమతుల కార్యకలాపాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని, ప్రైవేట్ సంస్థల భారీ వాహనాలు రేయింబవళ్ళు ఈ రహదారిలో ప్రయాణిస్తూ తీవ్ర దుమ్మూధూళితో పాటు రసాయనాలు వెదజల్లుతున్నాయని తెలిపారు. దీనివల్ల ఈ రహదారిలో ప్రయాణించే వారితో పాటు 58వ వార్డు పరిధిలోని కాలనీల ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. ఆ గొడౌన్ల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. పార్టీ మల్కాపురం జోన్ కార్యదర్శి పి.పైడిరాజు మాట్లాడుతూ నూతన రోడ్డు నిర్మాణం తక్షణమే చేపట్టకపోతే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జోన్ నాయకులు ఆర్.లక్ష్మణమూర్తి, కె.పెంటారావు, ఎం.సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఎన్నిక

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాలాజీ, విజయ్

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక దొడ్డి రామనాయుడు భవనంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనంలో జిల్లా కార్యవర్గం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అనకాపల్లి జిల్లా అధ్యక్షునిగా ఎం బాలాజీ, కార్యదర్శిగా కె.విజయ్, గర్ల్స్ కన్వీనర్‌గా పి.వెంకట కుమారి, ఉపాధ్యక్షులుగా పి.కృపానంద, డి దివాకర్, గౌతం, రూపేంద్ర, సత్యనారాయణ, చేపల రాము, చిన్ని, విష్ణు, మోహన్ సాయి,రమ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎం బాలాజీ, కార్యదర్శి కె.విజయ్ మాట్లాడుతూ, ప్లీనంలో పలు తీర్మానాలు చేశామన్నారు. ప్రభుత్వ హాస్టల్స్‌లో తాగునీరు, శాశ్వత భవనాలు, డిగ్రీ అడ్మిషన్లు చేపట్టాలని, రూ.నాలుగు వేల కోట్ల పెండింగ్ ఫీజు రియింబర్స్మెంట్, వసతి దీవెన బకాయి చెల్లించాలని, ఎస్.రాయవరంకళాశాలలో అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఆయా సమస్యలపై భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

మట్టి మాఫియాను అరికట్టాలి

ప్రజాశక్తి -అచ్యుతాపురం : ఎలమంచిలి నియోజకవర్గంలో పెట్రేగిపోతోన్న మట్టి మాఫియాను అరికట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎంనాయకులు డిమాండ్ చేస్తున్నారు. మండలంలో వెదురువాడ కొండపై అక్రమ క్వారీ ప్రదేశాన్ని సిపిఎం కన్వీనర్ ఆర్ రాము, సభ్యులు కె సోమినాయుడు సోమవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెదురువాడ గ్రామ సర్వే నెంబరు ఒకటిలో భారీ మట్టి తవ్వకాలు జరుగుతున్నప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దుర్మార్గమన్నారు. ఈనెల2న రాత్రి భారీ యంత్రాలు, లారీలతో పెద్దఎత్తున మట్టి తవ్వకాలు, చోరీకి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలో ఎపిఐఐసి భూములు, ఇరువాడ, కొండకర్ల, దోపేర్ల , మల్లవరం, ఎర్రవరం, చోడపల్లి, దార భోగాపురం ఇప్పుడు వెదురువాడ గ్రామాల్లో చెరువులు, కొండలు, బంజర్లు వంటి ప్రాంతాల్లో విచ్చలవిడిగా మట్టి తవ్వుకు పోతున్నారన్నారు. మైనింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు మట్టిమాఫియాపై నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలన్నారు.

మట్టి అక్రమ తవ్వకాలను పరిశీలిస్తున్న సిపిఎం నేతలు